ప్రజాశక్తి

బుధవారం 31 డిసెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

కళ్లాల్లో ధాన్యం-కళ్లల్లో దైన్యం

- గుంటూరు, పల్నాడు జిల్లాలో పేరుకుపోతున్న నిల్వలు
- సేకరణ లక్ష్యం పూర్తయిందంటున్న అధికారులు

డెల్టా ప్రాంతంలోని పొలాల్లో వరి కుప్పలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాలలో ధాన్యం నిల్వలు పేరుకుపోతున్నాయి. ఇళ్లల్లో నిల్వకు అవకాశం లేని వారు పొలాల్లో కుప్పలు వేస్తున్నారు. డెల్టా ప్రాంతంలోని పొలాల్లో ఎటుచూసిన వరి కుప్పలు కన్పిస్తున్నాయి. పొన్నూరు కేంద్రంగా భారీగా ధాన్యం నిల్వలు ఉన్నాయి. మిల్లుల వద్ద, పొలాల్లో రైతుల వద్ద ధాన్యం బస్తాలు కన్పిస్తున్నాయి. గుంటూరు 1.60 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా 3.60 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేశారు. అధిక వర్సంతో దిగుబడి కొంత మేరకు తగ్గింది. డెల్టాలో 70 వేల ఎకరాల్లో పైర్లు రెండు సార్లు దెబ్బతిన్నాయి. అయితే చేతికి వచ్చిన ధాన్యం అమ్ముకోవడం కోసం రైతులు నెల రోజులుగా కష్టపడుతున్నారు. తేమ శాతం అధికంగా ఉందన్న నెపంతో విక్రయానికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ధాన్యం ఆరబెట్టుకుని విక్రయించుకున్న రైతులకు మాత్రమే మద్దతు ధర 76 కిలోలకు రూ.1790 లభించింది.

రైతుల నుంచి ఈ ఏడాది ప్రభుత్వం 50 వేల టన్నులు మాత్రమే సేకరించాలని లక్ష్యంగా పెట్టింది. ఈ మేరకు గత నెల రోజుల కాలంలో 50 వేల టన్నులు కొనుగోలు చేసినట్టు అధికారులు తెలిపారు. అయితే మళ్లీ నిర్దేశిత లక్ష్యం పెంచకపోవడంతో అధికారులు దాదాపుగా కొనుగోలు ప్రక్రియను ముగించారు. అయితే ఇప్పటికీ జిల్లాలో ఇంకా లక్షన్నర టన్నుల ధాన్యం రైతుల వద్ద నిల్వ ఉంది. బహిరంగ మార్కెట్లో ధర లేకపోవడం వల్ల రైతులు గత్యంతరం లేక పొలాల్లో నూర్పిడి చేయకుండానే కుప్పలు వేశారు. పల్నాడు జిల్లాలో లక్షా 10 వేల ఎకరాల్లో వరి సాగు చేయగా మూడు లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నారు. పల్నాడు జిల్లాలో ఈ ఏడాది ధాన్యం దిగుబడి ఆశాజనకంగా ఉంది. ఎకరాకు సగటున 35 నుంచి 40 బస్తాల వరకు ధాన్యం దిగుబడి వచ్చింది. అయితే కొనేవారు లేక రైతులు అల్లాడుతున్నారు. పల్నాడు జిల్లాలో 71 కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 1906 మంది రైతుల నుంచి రూ. 91.17 కోట్ల విలువైన 8190.20 మెట్రిక టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. రైతులనుంచి ఇప్పటి వరకు 15,722 టన్నుల ధాన్యం విక్రయానికి మిల్లర్లు అనుమతి తీసుకున్నారు.

పల్నాడు జిల్లా నుంచి ఎక్కువగా తెలంగాణకు ధాన్యం తరలిపోతోంది. పల్నాడు ▶ 2లో

ప్రచారంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం ప్రభుత్వం

సిఐటియు జాతీయ మహాసభ జయప్రదం కోసం ప్రచారంలో నాయకులు

ప్రజాశక్తి - తెనాలి

కార్మిక హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తోందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ విమర్శించారు. విశాఖపట్నం వేదికగా బుధవారం నుంచి 4వ తేదీ వరకు జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభ ప్రచార జాతా మంగళవారం తెనాలి చేరింది. పట్టణంలో పలు ప్రాంతాల్లో ప్రచారం సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కార్మికులు సుదీర్ఘకాలం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్లుగా మార్చేసిందన్నారు. ఫలితంగా యాజమాన్యానికి కార్మికుడు బానిసగా బతకాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వ విధానాలతో భవన నిర్మాణ కార్మికుల వంటి అసంఘటిత రంగ కార్మికులకు భద్రత లేకుండా పోయిందన్నారు. కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు పని ప్రాంతంలో భద్రత కరువైందని, రాత్రి షిఫ్ట్‌లో కూడా మహిళలు పని చేయాలని చెప్పడం అమానవీయమని అన్నారు. మున్సిపల్ కార్మికుల వేతనాలను జీరో వన్ పద్దు కింద చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను మహాసభలో చర్చించి పోరాట కార్యాచరణ రూపొందిస్తారని, మహాసభ జయప్రదానికి అన్నిరంగాల కార్మికులు కృషి చేయాలని కోరారు. ప్రచారంలో ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి, సిఐటియు డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్‌వలి, పోతు రాజు, పలు రంగాల కార్మికులు పాల్గొన్నారు.

12.24 శాతం తగ్గిన నేరాలు

- సైబర్ నేరాలు 69 శాతం, రోడ్డు ప్రమాద మరణాలు 5 శాతం పెరుగుదల
- కోర్టు శిక్షల్లో భారీ పురోగతి : పల్నాడు ఎస్పీ కృష్ణారావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లాలోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఈ ఏడాది 8,937 నేరాలు నమోదయ్యాయని, గతేడాదితో (2024లో 10,252 కేసులు) పోలిస్తే నేరాలు 12.24 శాతం తగ్గుముఖం పట్టాయని జిల్లా ఎస్.పి బి.కృష్ణారావు తెలిపారు. పోలీస్ శాఖ చేపట్టిన నివారణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు, కఠినమైన చట్టాలు అమలు కారణంగా నేరాల సంఖ్య తగ్గిందన్నారు. ఈ మేరకు నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, రౌడీలపై నిఘా, పీడీ యాక్ట్ అమలు, పిట్ ఎండిపిఎస్ యాక్ట్ అమలు, ట్రాఫిక్ నిబంధనలు, ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టాలు, మహిళలు-వృద్ధులు-పిల్లల హక్కులపై విస్తృతంగా సదస్సులు నిర్వహించామని వివరించారు. ఆస్తి నేరాలకు సంబంధించి 2024లో 520 కేసులు నమోదు కాగా, 2025లో 590 కేసులు నమోదయ్యాయని, దొంగల ముఠాను అదుపులోకి తీసుకొని రూ.3 కోట్ల సొత్తును రికవరీ చేశామని చెప్పారు. సిసి ఫుటేజ్, డిజిటల్ ఆధారాలతో బంగారం దోపిడీ, వరుస చోరీలు, హత్యలు, మహిళల హత్యలు, సైబర్ మోసాల కేసులను సమర్థవంతంగా చేధించామన్నారు. ఒకరికి మరణశిక్ష, 8 జీవిత ఖైదులు పడినట్లు తెలిపారు. గతేడాదితో పోలిస్తే మహిళలపై అత్యాచారం కేసులు 18.75 శాతం తగ్గుముఖం పట్టాయని, రోడ్డు ప్రమాదాలు 12 శాతం, సైబర్ నేరాలు 69 శాతం పెరగగా, సోషల్ మీడియా కేసులు 35 శాతం తగ్గుముఖం పట్టాయని వివరించారు. లోక్ అదాలత్ కేసులు 2025లో 9078 కేసులు పరిష్కారం కాగా గత ఏడాదితో పోలిస్తే 64.63 శాతం ఎక్కువ పరిష్కారం అయ్యాయని ▶ 2లో

ప్రేమ పేరుతో వేధించినందుకు జైలు

పోక్సో ప్రత్యేక న్యాయస్థానం తీర్పు

ప్రజాశక్తి - తెనాలి

ప్రేమ పేరుతో బాలిక వెంటపడి వేధించిన కేసులో యువకుడికి జైలు శిక్ష విధిస్తూ తెనాలి పోక్సో కోర్టు న్యాయమూర్తి మంగళవారం తీర్పునిచ్చారు. పట్టణ సుల్తానబాద్‌కు చెందిన 14 ఏళ్ల బాలికను అదే ప్రాంతానికి చెందిన 22 ఏళ్ల తమ్మిశెట్టి వినయ్ ప్రేమపేరుతో వేధింపులకు గురిచేశాడు. బాలిక వెంటపడి వేధిస్తుండటంతో 2022 మే 2న బాలిక తల్లి పోలీసులను ఆశ్రయించారు. అప్పటి త్రీటౌన్ ఎస్ఐ వి.కలగయ్య పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. కేసు మంగళవారం విచారణకు రాగా సాక్ష్యాధారాలను పరిశీలించిన తెనాలి పోక్సో ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి రెండేళ్ల జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలినేని రాఘవయ్య వాదనలు వినిపించారు.

ఉద్యమ నేతలపై కూటమి ప్రభుత్వ ధమనకాండ

- అప్పలరాజుపై పీడీ యాక్టు ఎత్తేసి సత్వరం విడుదల చేయాలి
- సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి- తాడేపల్లి

ప్రజల కోసం పనిచేస్తున్న ఉద్యమ నేతలపై కూటమి ప్రభుత్వం పెట్టించిన అక్రమ అరెస్టులు, కేసులు వెంటనే నిలుపుదల చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ నాయకులు, సిపిఎం నాయకులపై పెడుతున్న అక్రమ కేసులను నిరసిస్తూ స్థానిక ఉండవల్లి సెంటర్‌లో మంగళశారం నిరసన తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.భాస్కరయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రవి, సిపిఎం తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ప్రజా ఉద్యమ నేత ఎం.అప్పలరాజుపై అక్రమంగా పీడీ యాక్ట్ పెట్టి గత మంగళవారం అరెస్టు చేసి విశాఖ సెంట్రల్ జైల్లో పెట్టారని, ఆయన్ను సత్వరం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కంపెనీలు, కార్పొరేట్ల లాభాల కోసం భూములు లాక్కొని కట్టబెట్టడాన్ని ప్రశ్నిస్తే అప్పలరాజు పై పీడీ యాక్ట్ పెడతారా అని మండిపడ్డారు. నక్కపల్లి మండలంలోని రాజయ్యపేటలో బల్క్‌డ్రగ్ పరిశ్రమ పెడితే సముద్ర తీరం, పర్యావరణం విషతుల్యం అవుతాయని, ఈ పరిశ్రమ వల్ల తమజీవనోపాధి దెబ్బతింటుందని మత్స్యకారులు ఆందోళన చేస్తుంటే, వారికి మద్దతు తెలియజేయడం అప్పలరాజు చేసిన నేరమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ విధానాలను ప్రశ్నించే వారందరిపై పీడీ యాక్ట్ పెడతారా? ఇలాంటి చర్యల ద్వారా ఉద్యమాలను అణిచివేయాలనుకోవడం అవివేకమని అన్నారు. నక్కపల్లి మండలంలో ప్రజలు బల్క్ డ్రగ్ ▶ 2లో

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు.. వెనక ముసుగులో నిందితుడు

పేజీ-2

గంజాయి విక్రేత అరెస్టు

వేడుకలంటూ హద్దు మీరితో చర్యలు : ఎస్పీ

పేజీ-2

గంజాయి విక్రేత అరెస్టు

2 కిలోల సరుకు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని నగరంపాలెం పోలీసులు అరెస్టు చేసినట్లు డిఎస్‌పి కె.అరవింద్ తెలిపారు. గుంటూరులోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. స్థానిక చుట్టుగుంటకు చెందిన వాసిమళ్ల వంశీకృష్ణ విశాఖ ఏజెన్సీ నుంచి గంజాయిని కొని తెస్తున్నాడని, ఇటీవల రూ.3 వేలకు 3 కిలోల గంజాయిని కొనుగోలు చేసి గుంటూరు వచ్చాడని చెప్పారు. కిలో గంజాయి తన వద్ద పెట్టుకుని మిగతా సరుకు విక్రయిస్తుండగా కృష్ణబాబు కాలనీ వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడి నుంచి 2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో కొంతమంది నిందితులను అరెస్ట్ చేయాల్సి ఉందన్నారు. నిందితుడి మీద నగరంపాలెంతోపాటు, మేడికొండూరు, నల్లపాడు, ఫిరంగిపురం పోలీస్ స్టేషన్లలో మొత్తం 14 కేసులు నమోదవగా, 7 కేసుల్లో నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సమావేశంలో నగరంపాలెం సిఐ సత్యనారాయణ, ఎస్ఐ రాంబాబు పాల్గొన్నారు.

ఉద్యమ నేతలపై కూటమి ప్రభుత్వ ధమనకాండ

(మొదటి పేజీ తరువాయి)

పరిశ్రమకు వ్యతిరేకంగా ఉన్నారని, ఈ పరిశ్రమ పెడితే విషవాయువులు వెలువడతాయని, మొలాసిస్ వల్ల భూమి, సముద్రపు నీరు కలుషితం అవుతాయని ఆందోళన చెందుతున్నారని, విషయం ప్రభుత్వం గమనించాలని కోరారు. అప్పలరాజు విడుదల కోసం గత సోమవారం నక్కపల్లి మండలంలో ప్రజలు బంద్ చేస్తుంటే పోలీసులతో ప్రభుత్వం ధమనకాండకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. నెల్లూరులో గంజాయికి, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరుస్తున్న పెంచలయ్యను క్రూరంగాచంపిన గంజాయి డాన్ అరవ కామాక్షిపై ఇప్పటివరకు పీడీ యాక్ట్ పెట్టలేదని, ప్రజా ఉద్యమ నేత అప్పలరాజు పై పీడీ యాక్ట్ పెట్టి జైల్లో నిర్బంధించడం అన్యాయమని అన్నారు. పాలకులు అప్రజాస్వామిక విధానాలు మార్చుకోకపోతే ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి.వెంకటేశ్వరరావు, ఇ.రామారావు, వి.దుర్గారావు, కె.మేరీ, ఎస్‌కె ఎర్రిపేర, ఆర్‌వి రాఘవయ్య, ఎన్.నాగేశ్వరరావు, డి.భాస్కర్‌రెడ్డి, ఎస్.వెంకటనారాయణ, కె.రామకృష్ణ, టి.బక్కిరెడ్డి, బి.రామారావు, సిహెచ్ సుందర్రావు, పి.గాంధీ పాల్గొన్నారు.

12.24 శాతం తగ్గిన నేరాలు

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. 'మీతో మేము' కార్యక్రమం ద్వారా పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రజలకు సైబర్ క్రైమ్, మాదక ద్రవ్యాలు, మహిళలపై నేరాలు వంటి అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించామన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తున్న 10 మందిపై పీడీ యాక్ట్, జిల్లాలోని రౌడీషీటర్లపై, సమస్యాత్మక వ్యక్తులపై నిరంతర నిఘా, కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. జిల్లా వ్యాప్తంగా 3478 సిసి కెమెరాలు, 31 డ్రోన్లతో పటిష్ఠ నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు 18శాతం తగ్గుముఖం పట్టాయన్నారు. 2026లో సమర్థవంతమైన పోలీసింగ్‌తో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని ఎస్పీ చెప్పారు. సమావేశంలో ట్రైనీ ఎస్‌పి నిరంజన్, అదనపు ఎస్‌పిలు జెవి సంతోష్ (అడ్మిన్), వి.సత్తిరాజు (ఎఆర్) పాల్గొన్నారు.

ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు సిద్ధం

ప్రజాశక్తి - రెంటచింతల : సత్రశాలలోని శ్రీగంగాభ్రమరాంబ సమేత మల్లిఖార్జునస్వామి ఆలయం, రెంటచింతలలోని శ్రీవేణుగోపాలస్వామి, శ్రీ వెంకటేశ్వరస్వామి, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాల్లో బుధవారం నిర్వహించే ముక్కోటి ఏకాదశికి ఏర్పాట్లు చేసినట్లు ఆయా ఆలయాల ఛైర్మన్లు చెప్పారు. సందర్శకులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశామని ఆయా ఆలయాల ఛైర్మన్లు గుండా వెంకట శివయ్య, కట్టమూరి వెంకట నాగేశ్వరరావు, నాళం పెదబాబు, ఈవో గాదె రామిరెడ్డి తెలిపారు.

వేడుకలంటూ హద్దు మీరితే చర్యలు : ఎస్పీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నూతన సంవత్సరం వేడుకలను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించుకోవాలని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు కోరారు. వేడుకల పేరుతో నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాత్రివేళల్లో బహిరంగ ప్రదేశాలు, రహదారులపై వేడుకలు నిర్వహించొద్దని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేకంగా డ్రంగ్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తామని, పట్టుబడిన వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపడంతోపాటు డ్రైవింగ్ లైసెన్సు శాశ్వతంగా రద్దు చేస్తామని హెచ్చరించారు. మద్యం మత్తులో వాహనంపై వేగంగా వెళ్తూ ప్రమాదాలకు గురి కావొద్దని, ద్విచక్ర వాహనంపై ఇద్దరికి మించి రాత్రిపూట బయటకు రావొద్దని కోరారు. అర్ధరాత్రి 12 గంటల తర్వాత కేక్ కట్ కటింగ్ నిషేధమని తెలిపారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు సైతం పలు జాగ్రత్తలు తీసుకోవాలని, వారిని రాత్రిపూట బయటకు పంపించవద్దని సూచించారు. పిల్లలు జల్సాల పేరిట బయటకు వెళ్లినా సమయానికి ఇంటికి వచ్చేలా చూసుకోవాలని కోరారు. మహిళలు, యువతులపై

వేధింపులు, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి మద్యం విక్రయాలు జరగాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే మద్యం షాపులు, బార్లపై కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు. ప్రైవేట్ కార్యక్రమాలు నిర్వహించుకునే వారు తప్పనిసరిగా పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, అవాంఛనీయ ఘటనలపై 112కు సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

సత్తా చాటిన ఎల్లో వారియర్స్, కెప్టెన్ క్లబ్, అంబేద్కర్ ఎలెవెన్

ప్రజాశక్తి - మంగళగిరి

మంత్రి నారా లోకేష్ పుట్టినరోజును పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (బోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 పోటీలు 10వ రోజు కొనసాగాయి. మంగళవారం యూసీ లెవెన్, అంబేద్కర్ ఫాలోయర్స్, కెప్టెన్ క్లబ్, ఎల్లో వారియర్స్, వింగ్స్ లెవెన్ జట్టులు విజయం సాధించాయి. ప్రతి మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడుకి మంగళగిరి మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.3 వేల నగదు బహుమతిని కూటమి నాయకులు అందజేశారు. ఈవెంట్ స్పాన్సర్లుగా సాయి పావని కన్ స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, తాడేపల్లి మెడ్‌స్టార్ హాస్పిటల్స్, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరించనున్నాయి. ప్రతి మ్యాచ్‌ను గోపీ టీవీ యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు. ప్రీమియర్ లీగ్ సీజన్-4 పోటీల్లో ప్రథమ బహుమతి కింద రూ.3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, గృతీయ బహుమతి కింద రూ.లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో అందించనున్నారు. ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్‌కు సిల్వర్ కాయిన్, ఫైనల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు ఎలక్ట్రికల్ బై సైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలుతో పాటు బై సైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ.25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీపర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బై సైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించనున్నారు. మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందజేస్తున్నారు.

కళ్లాల్లో ధాన్యం-కళ్లల్లో దైన్యం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాలోని మాచర్ల, గురజాల, నరసరావుపేట ప్రాంతాల్లో బస్తా రూ.1450 నుంచి రూ.1500కు కొనుగోలు చేస్తున్నారు. తేమ శాతం 17 శాతం మించి కొనుగోలు కేంద్రాల్లో తిప్పిపంపుతున్నారు. 20 శాతం వరకు తేమ ఉంటే బస్తాకు ఐదారు కిలోలు తరుగు వేస్తున్నారు. దీంతో విసిగి వేసారిన రైతులు అనివార్యంగా తక్కువ ధరకు అయిన వ్యాపారులకు విక్రయించుకుంటున్నారు. జిల్లాలో 'ఎ' గ్రేడు రకం 90 శాతం, సాధారణ రకం 10 శాతం మాత్రమే పండించారు. ఈ ఏడాది ప్రభుత్వం 'ఎ' గ్రేడ్ ధాన్యానికి క్వింటాళ్ రూ.2389గా మద్దతు ధర ప్రకటించింది. దీని ప్రకారం 75 కిలోల బస్తా రూ.1792కు కొనుగోలు చేయాలి. సాధారణ రకం ధాన్యానికి మద్దతు ధర రూ.2369గా ప్రకటించారు. దీని ప్రకారం 75 కిలోల బస్తా రూ.1776కి కొనుగోలు చేయాల్సి ఉంది. ప్రభుత్వం పరిమితంగానే కొనుగోలు చేయడం వల్ల మిగతా ధాన్యం రైతులు అయినకాడికి అమ్ముకోవడం, అవకాశం ఉన్న వారు నిల్వ చేసుకుని కొద్ది రోజులు వేచిచూడటం తప్ప మరో మార్గం లేకుండా పోయింది.

మన గ్రోమోర్‌లో 96 బస్తాల ఎరువులు సీజ్

ప్రజాశక్తి - పెదకాకాని

మండలంలోని నంబూరు గ్రామంలో మంగళవారం గుంటూరు డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎన్.మోహనరావు ఆధ్వర్యంలో మూడు ప్రైవేటు ఎరువుల పురుగుమందుల షాపులను తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో మన గ్రోమోర్ సెంటర్ నంబూరు నందు సరియైన అనుమతి పత్రాల్లేని 96 ఎరువుల బస్తాల (4.8 మెట్రిక్ టన్నులు) అమ్మకాలను నిలుపుదల చేశారు. వీటి విలువ రూ.76,032 ఉంటుందని, తనిఖీలు ఇంకా కొనసాగుతాయని అధికారులు చెప్పారు. ఎరువులను అధిక ధరలకు అమ్మితే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ రబీ సీజన్ కు సరిపడా ఎరువుల నిల్వలు ప్రభుత్వము దగ్గర ఉన్నాయని, రైతులు ఎవరు ఆందోళన చెందనవసరం లేదని చెప్పారు.

అనంతరం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోందని కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ అధికారి కె.రమణ కుమార్, రైతులు పాల్గొన్నారు.

మైదాన ప్రాంత ఎస్టీలకు 4 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

మైదాన ప్రాంతాల్లో నివసిస్తున్న ఎస్టీలు దశాబ్దాలుగా రాజకీయ అన్యాయాన్ని ఎదుర్కొంటున్నారని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ అన్నారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఎఐవైఎఫ్ కన్వీనర్ బి.రాంబాబు నాయక్‌తో కలిసి మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మైదాన ప్రాంత గిరిజనుల కోసం 4 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలకు మాత్రమే ఎస్టీ రిజర్వేష న్ ను కేటాయించడం వల్ల మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ ప్రాతినిధ్యం కరువైందన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి, భూమి హక్కులు, అభివృద్ధిలోనూ నిర్లక్ష్యానికి గురవుతున్నారని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనవరి- 2026లో జన గణన చేపడుతున్న దృష్ట్యా కులగణన చేపట్టి, జిల్లాను యూనిట్‌గా తీసుకుని ఎస్టీ అసెంబ్లీ స్థానాల పునర్విభజన చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను కల్పించాలన్నారు.

ఆరోగ్య కేంద్రాల్లో జిల్లా టాస్క్ ఫోర్స్ పరిశీలన

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని కంఠం రాజు కొండూరు గ్రామంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్యశాఖ టాస్క్ ఫోర్స్ బృందం మంగళవారం సందర్శించింది. రికార్డులు, మందులు తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం దుగ్గిరాలలోని పీహెచ్‌సీని తనిఖీ చేసి ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పిలకు శిక్షణిచ్చారు. డిపిఎంఓ డాక్టర్ సుజాత, డాక్టర్ ప్రియాంక, సైమన్‌భాను, షరీఫ్, డాక్టర్ ఇజాస్ అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

సందర్శకులకు రెడ్‌క్రాస్ మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి : శ్రీ మంగళాద్రి లక్ష్మీనరసింహస్వామివార్ల దేవస్థానంలో మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు వైకుంఠ ఏకాదశి సందర్భంగా వచ్చిన సందర్శకులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. సొసైటీ మంగళగిరి సబ్ బ్రాంచ్ వీటిని సమకూర్చింది. క్యూలైన్లలో వేచివున్నవారికి రెడ్‌క్రాస్ సొసైటీ మంగళగిరి సబ్ బ్రాంచ్ ఛైర్మన్ అనిల్ చక్రవర్తి ఇసునూరు, వైస్ ఛైర్మన్ గాజుల శ్రీనివాసరావు, కార్యదర్శి, కోశాధికారి అందె మురళీమోహన్, ఎల్ఎస్ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గుంటి నాగరాజు మజ్జిగ ఇచ్చారు.

2025లో సూపర్ సిక్స్... సూపర్ హిట్

ప్రజాశక్తి - మాచర్ల : ఈ ఏడాది కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి పట్టణ అధ్యక్షులు కొమెర దుర్గారావు అన్నారు. తల్లికి వందనం రూ.10,090 కోట్ల చెల్లించి 67.27 లక్షల మంది విద్యార్థులకు సాయం అందించారని, స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6310కోట్ల రైతుల ఖాతాలో జమచేశారని చెప్పారు. దీపం- 2 కింద ఏడాదికి 3 ఉచిత సిలిండర్లు, రూ.2684 కోట్లు, ఇప్పటికి దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ చేసినట్లు చెప్పారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తూ అందరి మన్ననలను కూటమి ప్రభుత్వం అందుకుంటోందన్నారు.

ప్రణాళిక లేకుండా శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం

వైసిపి నేతలు మోదుగుల, అంబటి విమర్శ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు శంకర్ విలాస్ బ్రిడ్జి నిర్మాణం ఒక ప్రణాళిక లేకుండా చేపట్టారని మాజీ మంత్రి అంబటి రాంబాబు, మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం వారు వైసిపి జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. 120 అడుగుల వెడల్పు, 950 మీటర్ల పొడవున భూములను అందుబాటులోకి తీసుకోకుండా హడావుడిగా అధికారులు బ్రిడ్జిని సగం కూల్చేసి ప్రజలకు నరకం చూపిస్తున్నారని తెలిపారు. గుంటూరులో అద్భుతమైన కోర్ సెంటర్‌ను నాశనం చేశారని ఆరోపించారు. కోర్టు ఆదేశాలను లెక్కచేయకుండా నిర్మాణ పనులను చేపట్టారని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాదని అందువల్ల ప్రజలకు కష్టాలు పెరుగుతాయే తప్ప తగ్గవన్నారు. ఏ ప్రాంతంలో అయినా బ్రిడ్జి నిర్మించాలంటే కేంద్రం ఇచ్చే నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక మునిసిపల్ కార్పొరేషన్ కూడా కొంత నిధులు కేటాయిస్తే ప్రజలకు మరింత ఉపయోగపడే ఫ్లైవోవర్ వస్తుందన్నారు. అలాకాకుండా కేవలం కేంద్రం నిధులతో ఆర్‌వోబికి ప్లాన్ చేయడం సరికాదన్నారు. కోర్టు ఆదేశాలతో భూ సేకరణ ప్రారంభించారని తెలిపారు. తొలుత బ్రిడ్జికి అవసరమైన భూమిని తీసుకుని సైడ్ డ్రైన్లు నిర్మించి సర్వీసు రోడ్డు ఏర్పాటు చేసిన తరువాత బ్రిడ్జి పనులు ప్రారంభించాలన్నారు. ట్రాక్‌పై ఉన్న ప్రధాన కట్టడం తొలగింపునకు రైల్వే బోర్డు ఇంత వరకు అనుమతి ఇవ్వలేదన్నారు. అనుమతి లేకుండా బ్రిడ్జిని ఎలా పడగొడతారని ప్రశ్నించారు. ముందు బ్రిడ్జి పగుల గొట్టి తరువాత భూ సేకరణ చేస్తారా అని ప్రశ్నించారు. దేశంలో ఈ విడ్డూరం ఎక్కడా లేదన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఈ అంశంలో అధికారుల మాటలకే ప్రాధాన్యత ఇస్తూ అనుభవ రాహిత్యంతో వ్యవహరిస్తున్నారని తెలిపారు. శంకర్ విలాస్ బ్రిడ్జిని ఎప్పటి లోపు పూర్తి చేస్తారో చెప్పాలన్నారు. నగర అభివృద్ధి కోసం అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలన్నారు. డిప్యూటీ మేయర్ డైమండ్‌బాబు, కార్పొరేటర్లు అచ్చాల వెంకటరెడ్డి, రోషన్, బూసి రాజలత తదితరులు మాట్లాడారు.

వైసిపి విమర్శలు అర్థరహితం

టిడిపి జిల్లా అధ్యక్షులు మాణిక్యాలరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వంపై వైసిపి చేస్తున్న విమర్శలు అర్థరహితం అనిటిడిపి జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు తెలిపారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నశీర్ అహ్మద్‌తో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్దే ద్యేయంగా పనిచేస్తుందన్నారు. కూటమి యొక్క విజయాలను చూసి వైసిపి నాయకులు జీర్ణించుకోలేక పూర్తిగా అబద్దాల ప్రచారమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. రాజధానిపై వైసిపి ఇప్పటికీ తన వైఖరి స్పష్టంగా చెప్పడం లేదన్నారు. గత ప్రభుత్వ పాలనలో పోలవరం పనులు ఇంచు కూడా జరగలేదని 2027 పుష్కరాల నాటికి పోలవరాన్ని పూర్తిచేస్తామని సిఎం ఇప్పటికే ప్రకటించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెవరేర్చిందన్నారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌పై విమర్శలు అర్థరహితం అన్నారు. అన్ని ఆలోచించే నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసేలా శంకర్ విలాస్‌బ్రిడ్జి పనులు ప్రారంభించినట్టు తెలిపారు. తూర్పు శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైకాపా నేతలు అసూయతో మాట్లాడుతున్నారని విమర్శించారు. పోలవరం, అమరావతి, ఉద్యోగాలు, అభివద్ధి అంశాలపై బహిరంగ చర్చకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధమేనని సవాల్ విసిరారు. రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వరరావు షేక్ హస్సన్ బాషా, చిట్టాబత్తిన చిట్టిబాబు, కంచర్ల శివరామయ్య, మద్దిరాల గంగాధర్, నాయుడు ఓంకార్, శనక్కాయల రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

హత్యకేసులో నిందితులు అరెస్టు

ప్రజాశక్తి - చేబ్రోలు : నారాకోడూరు గ్రామ శివారులో మృత్యుంజయరావును హత్య చేసిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం చేబ్రోలు సిఐ పి కృష్ణయ్య మీడియాకు తెలిపారు. ఎంపిటిసి నత్తల రమేష్ తమ్ముడు నత్తల మృత్యుంజయరావును పెరికల శ్రీకర్ అలియాస్ శ్రీను ప్రణాళిక ప్రకారం హత్య చేశారన్నారు. హత్యలో పాల్గొన్న నిందితుతు పెరికల శ్రీకర్, బండ్లమూడి రాజు, ఇంటూరి అభినాష్, పెరికల రమణయ్య, పెరికల వరుణ్ బాలుడు ఒకరిని అరెస్టు చేసినట్లు తెలిపారు. నారాకోడూరు గ్రామంలో ఆధిపత్యం కోసం కుట్ర పూరితంగా హత్య జరిగిందని సిఐ తెలిపారు. హత్యలో పెరికల శ్రీకర్ తన తండ్రి పెరికల రమణయ్య , తమ్ముడు పెరికల వరుణ్ , తూమాటి సుమన్ , మేడికొండ వెంకటేశ్వరతో కలిసి కుట్రపన్ని, డబ్బు ప్రలోభాలతో బండ్లమూడి రాజు మరియు ఇంటూరి అభినాష్ లను నేరానికి పాలుపంచుకున్నాడని తెలిపారు. 27.12.2025 తేదీన మత్యుంజయరావు గజవెల్లి స్పిన్నింగ్ మిల్లులో విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో కామధేను దాన గూడెం సమీపంలో కారుతో ఢీ కొట్టి , అనంతరం కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారని చెప్పారు. హత్య అనంతరం పరారీలు ఉపయోగించిన మారుతి 800 కారు మరియు కత్తులను స్వాధీనం చేసుకున్నామనితెలిపారు. కేసు దర్యాప్తులో పాల్గొన్న అధికారులు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పొన్నూరు రూరల్ సర్కిల్ పి కృష్ణయ్య , సబ్ ఇన్స్పెక్టర్ చేబ్రోలు పి వీరనారాయణ , సబ్ ఇన్స్పెక్టర్ పొన్నూరు రూరల్ శ్రీహరి, సబ్ ఇన్స్పెక్టర్ చేబ్రోలు వి ఈశ్వర్ మరియు చేబ్రోలు పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పి అభినందించారని సిఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : ఆటోను కారు ఢీకొన్న సంఘటనలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల సమీపంలో మంగళవారం రాత్రి జరిగింది ఈ ప్రమాదంలో రాజుపాలెం చెందిన నాగేశ్వరరావు రెడ్డిగూడెం చెందిన మీరా షరీఫ్ మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సత్తనపల్లి నుంచి రాజుపాలెం వెళుతున్న ఆటోను పిడుగురాళ్ళ వైపు నుంచి వస్తున్న కారు ఎదురుగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సత్తెనపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యాత్రికులకు ప్రసాదాలు పంపిణీ చేస్తున్న చైర్మన్ సాంబశివరావు

సందర్శకులకు ప్రసాదాలు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని గంగా భగీరథ సగర సంక్షేమ సంఘం, భగీరథ సేవా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం వద్ద యాత్రికులకు ప్రసాదల పంపిణీ జరిగింది. అదేవిధంగా లక్ష వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.. నాలుగు రకాల ప్రసాదాలు ు పులిహెూర, చక్కెర పొంగలి, దద్దోజనం, రవ్వ కేసరిలను అందజేశారు.ఈ సందరేగా సంఘం అధ్యక్షులు పందేటి సాంబశివరావు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా నిరంతరంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంగళం ప్రసాద్, కర్నాటి శివ సత్యనారాయణ, గండికోట అచ్చయ్య, పేరుమళ్ళ సుబ్రహ్మణ్యం, కగ్గ శ్రీనివాసరావు, గండికోట రాజారావు, ఆకురాతి నాగేంద్రం, కొదాటి శ్రీనివాసరావు, కల్వకొల్లు గోపి బాబు, దుంపల సోములు, ముద్రబోయిన సుబ్బారావు, గండికోట దుర్గారావు, రెడ్డి వీర రాఘవులు, నంద్యాల గోపాలకృష్ణ, ముద్రబోయిన శ్రీనివాసరావు, కటారి విష్ణు మూర్తి పాల్గొన్నారు.

దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామకం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి వారి ట్రస్ట్ బోర్డు కు 12 మంది సభ్యులను నియమిస్తూ ప్రభుత్వం జీఓ విడుదలు చేసింది. మల్లాది వేదావతి, బుల్లా ఉమామహేశ్వరరావు, భీమవరపు శేషీ రెడ్డి, మాగేటి కృ కుమారి, మేకల మోహనరావు, పేరం లీలావతి, కే పూర్ణ చంద్రరావు, గుర్రపు శాల శ్రీలక్ష్మి, సిహెచ్ వీర వెంకట సత్యనారాయణ, దామర్ల నాగలక్ష్మి, తులిమిల్లి రామక ష?, రుద్ర త్రిశూల ను సభ్యులుగా నియమించారు. జనరల్ కేటగిరీలో మరొక సభ్యుని నియామకానికి అవకాశం ఉందని ఈ ప్రక్రియ తర్వాత పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

డాక్యుమెంట్లు పోయినవి

పల్నాడు జిల్లా అమరావతి మండలం పెదమద్దూరు గ్రామం కంచర్ల కోటేశ్వరమ్మ భర్త జయరావు తెలియజేయునది. నా పేరుతో ఉన్న 2161/1984 ఒరిజినల్ డాక్యుమెంట్లు మా గ్రామం నుండి అమరావతి కి బస్సులో వెళ్ళుతుండగా పోయినవి. దొరికిన వారు ఈ క్రింది సెల్ నంబర్ కు తెలియజేయగలరు.
సెల్ నెం:7337285480, 9014058891.

డాక్యుమెంట్లు పోయినవి

లింగాల సీతయ్య తండ్రి లింగాల వెంకటేశ్వర్లు కరాలపాడు గ్రామం పిడుగురాళ్ల మండలం కు చెందిన నా యొక్క డాక్యుమెంట్లు నెంబర్ 381/2023 మరియు 2826/2018 పిడుగురాళ్ల సబ్ రిజిస్టర్ వారిచే రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్లు 15-11-2025 తేదీన కరాలపాడు గ్రామం నుండి పిడుగురాళ్ల సబ్ రిజిస్టర్ ఆఫీస్ కు వస్తుండగా మార్గ మధ్యలో పోయినవి ఎవరికైనా దొరికిన యెడల 9948244056 నెంబర్ కు సంప్రదించగలరు.

మహారాజశ్రీ గౌరవ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారికోర్టు :: నర్సరావుపేట
క్రెడిటర్ ఐ.పి.నెం.1/2021

1) కంచర్ల మల్లిఖార్జునరావు మరియు ఇద్దరు ..... పిటీషనర్స్

వర్సెస్

1) రాచమల్లు శ్రీరామమూర్తి (డైడ్)
మరియు 7 మంది .... రెస్పాండెంట్స్
R6) రాచమల్లు అంజనాదేవి, భర్త లేటు శ్రీరామమూర్తి, 1వ అంతస్థు, శ్రీమల్లేశ్వరి నిలయం, బస్టాండు రోడ్, చిలకలూరిపేట - 522 616.
R7) రాచమల్లు సుబ్బారావు, తండ్రి లేటు శ్రీరామమూర్తి, 1వ అంతస్థు, శ్రీమల్లేశ్వరి నిలయం, బస్టాండు రోడ్, చిలకలూరిపేట - 522 616.
R8) సోమిశెట్టి వెంకట లక్ష్మీసువర్ణ, భర్త శ్రీనివాసరావు, ఏలూరురోడ్, నత్యసాయిబాబా మందిర్ ఎదురు, విజయవాడ.

పైన తెలిపిన క్రెడిటర్ ఐ.పి. నందు 1వ రెస్పాండెంట్ రాచమల్లు శ్రీరామమూర్తి చనిపోయి నందున మిమ్ములను వారసులుగా చేర్చి తదుపరి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు కోర్టుద్వారానూ, పోస్టల్ ద్వారానూ పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. ఇట్టి స్థితిలో శ్రీ కోర్టువారు ఈ ప్రకటన ద్వారా నోటీసు మీకు తెలియపరచవలసినదిగా ఆదేశించి, సదరు కేసును ది.19-01-2026కు వాయిదా వేసివున్నారు. కనుక పైన తెలిపిన తేదీన ఉదయం 10.00 గం.లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు కేసును మీ పరోక్షములో తీర్మానము చేయబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

చిలకలూరిపేట
తేది: 30-12-2025

ఇట్లు
నక్కా రమేష్ బాబు,
పిటీషనరు తరపు న్యాయవాది,
చిలకలూరిపేట,
సెల్ నెం. 9848850512

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, తెనాలి టౌన్, బాలాజీ రావు పెట్, 5 లైన్, డోర్.నెం.8-17-67 కాపురస్థులైన గొట్టుముక్కల వెంకట రమణ సూచనలమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి నెల్లూరు జిల్లా వింజమూరు కాపురస్థురాలు కొంపల్లి భాగ్య లక్ష్మి వైఫ్ అఫ్ కొంపల్లి వెంకటేశ్వర్లు గార్ల మరియు ఇతరలుకు చెందిన ఆస్తిని విక్రఇంచుటకు బహిరంగ పరచగా నా క్లయింటు కొనుగోలు చేయుటకు సిద్ధపడి ఉన్నారు, కావున దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరాలు, తనకఖాలు, తాకట్లు, కోర్ట్ జప్తులు ఇతర క్లైములు వగైరాలు ఉన్నయడల ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజులు లోగా నాకు గాని, నా క్లయింటుకు గాని వ్రాత పూర్వకమైన ఆధారాలతో తెలియజేయగలరు. గడువులోగా యట్టి క్లయిములు రానియడల నిష్పేచి ఆస్తిగా భావించి నా క్లయింటు సదరు కొంపల్లి భాగ్య లక్ష్మి వగైరాల వద్ద నుండి సక్రమైన విక్రయ దస్తావేజులు పొందగలమని తదుపరి వచ్చు ఏట్టి క్లైములు షెడ్యూల్ ఆస్తినిగాని, నాక్లయింటు హక్కులను గాని బెందు చేయజాలవు.

షెడ్యూల్: గుంటూరు జిల్లా, తాడికొండ సబ్.డి & మండలం, నిడముక్కల గ్రామం, సెర్వే నెం: 92-C లో య.0-50 సెంట్లు మరియు సెర్వే నెం: 92-Dలోయ.0.50 సెంట్లు వెరశి రెండు నెంబరులు తాలూకు య. 1-00 సెంట్లు.

కె.శేఖర్,
అడ్వకేట్, గుంటూరు,
సెల్ : 9966220202

మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని పమిడివారి పాలెం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సమన్వయకర్త డాక్టర్ ఏ. మనోజ్ పాల్గొని రైతులకు పలు రకాల పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి సూచనలు చేశారు. ప్రస్తుతం సాగులో ఉన్న మినుము,పెసర మరియు మొక్కజొన్న పంటలను పరిశీలించారు. మొక్కజొన్న పంటలో కాండం తొలుచు పురుగు మరియు కత్తెర పురుగు ఆశించి ఉన్నదని దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 80 గ్రాములు 200 మీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరాకి స్ప్రే చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా పెసర, మినుము పంటలు లో రసం పీల్చు పురుగులు ఆశించినట్లయితే మొక్కలు వడలు పోయినట్లుగా ఏపుగా ఎదగువు మొక్కలు గిడసబారి పిందే కాయలు ఏర్పడక పూత నిలబడదు. దీని నివారణకు పిప్రోనిల్ 1.5 మిల్లీ లీటర్లు ఒక లీటర్ నీటికి లేదా తయోమితాక్షం 0.2 గ్రాములు లేదా ఎసిఫేట్ ఒక గ్రాము ఒక లీటర్ నీటి లో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి ఐ సుబ్రహ్మణ్యం ధాన్యం కల్లాలను పరిశీలించి తేమ శాతాన్ని గమనించి 17శాతం లోపు ఉంటే అటువంటి ధాన్యమును రైతు సేవా కేంద్రాలు ద్వారా కొనడం జరుగుతుంది అని తెలిపినారు. ఈ కార్యక్రమం లో తెలుగు దేశం మండల పార్టీ అధ్యక్షులు కోడూరి శ్రీ రఘ రామరావు (రాంబాబు) , పలువురు రైతులు పాల్గొన్నారు.

పాత కమిటీకే గీతామందిరం పగ్గాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గీతా మందిరం అభివృద్ధికి కట్టుబడి ఉన్నట్లు రెండో పర్యాయం చైర్మన్‌గా నియమితులైన వెలుగూరి అభయశ్రీ రత్నప్రసాద్ ప్రకటిం చారు. ఇప్పటికే ఎంతో చేశామని.. ఇంకా చేయాల్సింది చాలా ఉందని.. ఇకపై మరింతగా ఆధునీక రించి యావత్ ఆర్యవైశ్య సమాజానికి పూర్తి ఉపయుక్తంగా మలచాలన్నదే తమ లక్ష్యమని ఆయన వెల్లడించారు. గుంటూరు శ్రీ కన్యకా పరమేశ్వరి ధర్మ సత్ర సంఘమైన గీతా మందిరానికి ప్రస్తుతం పాలకవర్గంగా వ్యవహరిస్తున్న కమిటీ కాలపరిమితిని ఆర్యవైశ్య మహాసభ తిరిగి మరో మూడేళ్లు పాటు పొడిగించిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ మేరకు ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారా యణ అధికారికంగా నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. గీతామందిరంలో మంగళకరమైన మంగళవారం ఆర్యవైశ్య మహాసభ గుంటూరు అర్బన్ జిల్లా అధ్యక్షుడు గుడివాడ రవీంద్ర కుమార్ స్వయంగా చైర్మన్ రత్నప్రసాద్, ధర్మకర్తల మండలి సభ్యులుగా టి శ్రీనివాస బాబు, ఎంవిఎస్ఎస్ఎస్ రమేష్, కెజెఎస్ఎస్ ప్రతాప్, టీఎమ్ రవి కుమార్, బి.బాపారావు, ఎం.గౌరీ శంకర్, ఎన్. హరీష్, జి.శ్రీమాన్, కె. వెంకటేశ్వరరావు, ఐ.ప్రమీలారాణి, ఎ. వసుంధర తదితరులతో ప్రమాణ స్వీకారం చేయించారు.

జనజీవనానికి ఆటంకం కలిగిస్తే ఉపేక్షించేది లేదు

ప్రజాశక్తి - తుళ్లూరు : జనజీవనంకు ఆటంకం కలిగేలా వ్యవహరించేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని తుళ్లూరు డి ఎస్ పి టి మురళీకృష్ణ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ ప్రజలు శాంతియుత వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. యువత డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాల జోలికివెళ్లవద్దని, అతివేగంతో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హితవు పలికారు. అర్ధరాత్రి వేళల్లో రోడ్లపై సంచరించవద్దని, శాంతియుత వాతావరణానికి భంగం కలిగించేలా వ్యవహరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

చిర్రావూరులో బాలల మాక్‌పార్లమెంట్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

సమాజంలో ఉన్న సమస్యలను పరిష్కరించుకునేందుకు, చిన్నతనము నుండి బాధ్యతల పట్ల అవగాహన పెంపొందించుకునేందుకు గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టులో భాగంగా బాలల పార్లమెంట్ కార్యక్రమం ను మంగళవారం ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు గ్రామంలో ఏర్పాటు చేశారు. జవహర్లాల్ నెహ్రూ బాలల పార్లమెంట్ పేరిట ఎన్నుకోబడిన పిల్లలచే నిర్వాహకులు ప్రమాణ స్వీకారం చేయించారు. గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ సుపీరియర్ మెర్సీ జార్జి మాట్లాడుతూ చిన్నతనము నుండి విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదగటానికి ఈ పార్లమెంటు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. సమస్యలను గుర్తించి వాటి పరిష్కారా నికై ఇప్పటినుండే తర్ఫీదు ఇచ్చే విధంగా పిల్లలను తయారు చేయడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో సిహెచ్ లాల్చంద్, చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనూష, గుడ్ షెఫర్డ్ ప్రతినిధి అత్తోట పోతురాజు, జై ఇస్రాయేలు జవహర్లాల్ నెహ్రూ బాలల పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు.

రెండేళ్లలో మారనున్న పల్నాడు రూపురేఖలు

- కీలకం కానున్న జాతీయ రహదారులు - క్లస్టర్లు ఏర్పాటు చేసి రుణాల మంజూరు
- రాజధానికి భూముల పూలింగ్ పూర్తయితే మౌలిక సతుపాయాల కల్పన
- సాగర్ నుంచి చీరాల బీచ్ వరకూ ఒక టూరిజం సర్క్యూట్‌పై ప్రభుత్వం దృష్టి
- పర్యాటకాభివృద్ధిలో ప్రైవేటుకు భాగస్వామ్యం
- బయోగ్యాస్ ప్లాంట్ల కోసం రిలయన్స్‌కు 500 ఎకరాలు
- బహుళ ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహం : పల్నాడు కలెక్టర్ కృతికా శుక్లా

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వచ్చే రెండేళ్లలో పల్నాడు జిల్లా గణనీయమైన అభివృద్ధిని చూడబోతోందని కలెక్టర్ చెప్పారు. 2025 వార్షిక ప్రగతి, నూతన సంవత్సరంలో అభివృద్ధి అవకాశాలపై నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో మంగళవారం మీడియాతో మాట్లాడారు. రాజధాని అమరావతి దగ్గరగా ఉండటం వల్ల చిలకలూరిపేట, సత్తెనపల్లి, పట్టణాలు జిల్లా కేంద్రంగా నరసరావుపేట, అమరావతి రాజధాని రింగు రోడ్డు, వినుకొండ-గుంటూరు రహదారి విస్తీర్ణం, జాతీయ రహదారులు 167ఎ, 522డిలతో జిల్లా రూపు రేఖలు మారతాయని చెప్పారు. రాజధాని నిర్మాణానికి జిల్లాలో 9000 ఎకరాలు ల్యాండ్ పూలింగ్ పూర్తయితే మౌలిక వసతుల కల్పన జరుగుతుందన్నారు. 200 ఎకరాల్లో నాగార్జున సాగర్ విమానాశ్రయం నిర్మాణానికి ప్రాజెక్ట్ ఆమోదం దక్కినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కీ ఫెర్‌ఫామెన్స్ ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ఇచ్చే ర్యాంకుల్లో జిల్లాకు 2వ ర్యాంకు, కేంద్ర ప్రభుత్వ పథకాల నిధుల వినియోగంలో ప్రథమ స్థానం దక్కింద అన్నారు. జిల్లాకు అందే ప్రతి రూపాయి ఖర్చు చేస్తున్నామని, ఇతర జిల్లాలకు ఇచ్చిన నిధులు వినియోగం అయ్యే అవకాశం లేని పక్షంలో అవి కూడా జిల్లాకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరగా, ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు.

పెరిగిన సాగు విస్తీర్ణం

ఈ ఏడాది నీరు పుష్కలంగా ఉండటంతో 40 వేల ఎకరాల సాగు విస్తీర్ణం పెరిగిందని, చెరువులు నింపడంతోపాటు భూగర్భజలంల్లో 4.6 మీటర్ల ఎత్తుకు పెరిగిందని చెప్పారు. వచ్చే వేసవిలో జిల్లాలో ఎక్కడా ట్యాంకర్లతో నీటిని సరఫరా అవసరం ఉందన్నారు. రాయలసీమ తరహాలో రైతుల ఆదాయం పెంచేందుకు వైవిధ్యమైన ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తున్నామన్నారు. అరటి, ఆయిల్ పామ్, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటలకు అవకాశం ఉందని, గతానుభవాల దృష్ట్యా బ్లాక్‌బర్లీ పంట సాగు చేయొద్దని రైతులకు సూచించామని చెప్పారు. ప్రతి గ్రామంలో ఒక ప్రగతిశీల రైతును ఎంపిక చేసి, లాభసాటి వ్యవసాయ పద్ధతులు, ఆధునిక టెక్నాలజీ వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు. 1025 హెక్టార్లకు సంబంధించి సూక్ష్మ సేద్య పరికరాలు, షేడ్ నెట్లు అందించామన్నారు.

ఆరు నెలల్లో పరిశ్రమలు

రానున్న ఆరు నెలల్లో జిల్లాలో పలు పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, కనీసం 6 బయోగ్యాస్ ప్లాంట్లకు శంకుస్థాపన జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటుకు రిలయన్స్ సంస్థకు ఇప్పటికే 500 ఎకరాలను ఇచ్చామని, సిఐఐ సమ్మిట్‌లో జిల్లాలో పెట్టుబడులపై పలు ఎంఒయులు కుదిరాయని తెలిపారు. పర్యాటక రంగంలో నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద టెంట్ సిటీ ఏర్పాటుకు భూములిచ్చామని, ఎత్తిపోతల జిప్ లైనింగ్, కోటప్పకొండ వద్ద రిసార్ట్‌లు రానున్నాయని, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి చీరాల బీచ్ వరకూ ఒక టూరిజం సర్క్యూట్‌గా అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని వివరించారు. పర్యాటక రంగంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఉపాధి కల్పన కోసం జిల్లాలో ఇప్పటి వరకూ 60 ఉద్యోగ మేళాలు నిర్వహించామని, వచ్చే ఏడాది ప్రైవేటు ఎంఎస్ఎంఇ పార్కు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు.

స్వయం సహాయ సంఘాల్లో అవినీతిపై విచారణ

జిల్లాలో డ్వాక్రా, మెప్మా సంఘాల్లో అవినీతిపై విచారణకు ఆదేశించామని, బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి సొమ్ము రికవరీ చేస్తామని కలెక్టర్ చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బాధిత మహిళలకు తిరిగి రుణాలు పొందేలా చేస్తామన్నారు. జిల్లా ఆదాయం పెంచడంలో రుణాల అవసరం ఉందని, జిల్లాలో ప్రభుత్వం సహకారంతో పొందే అన్ని రకాల రుణాలు వంద శాతం అర్హులకు అందించేందుకు అభ్యుదయం పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టాదారులకు సైతం పంట రుణాలు అందించనున్నామన్నారు. ప్రతి మండలంలో అభివృద్ధికి అవకాశం ఉన్న రంగాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేసి, ఆయా రంగంలో నిమగ్నమైన ప్రతి ఒక్కరికీ రుణాలు అందిస్తామన్నారు. దుర్గిలో స్టోన్ ఆర్ట్ క్లస్టర్, యడ్లపాడులో మోరింగా క్లస్టర్ తరహాలో అన్ని మండలాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేసి వ్యాపార, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు రానున్న 3 నెలల యాక్షన్ ప్లాన్ అమలు చేసి విద్యార్థులను సన్నద్ధం చేస్తామన్నారు. విద్యార్థుల అభ్యాస స్థాయిలను బట్టి టాపర్లకు కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు సైతం తర్ఫీదు ఇస్తామన్నారు.

లక్ష సౌర గృహాలు

జిల్లాలో పిఎం సూర్యఘర్ పథకం కింద లక్ష సౌర గృహాలు లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, రానున్న రెండు నెలల్లో ప్రతి ఇంట్లో సోలార్ విద్యుత్ వెలుగులు నిండే మోడల్ సోలార్ గ్రామాన్ని నియోజకవర్గానికి ఒకటి తయారు చేయనున్నామని తెలిపారు. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హార్టికల్చర్‌కు ఫండింగ్ నిర్మాణం ప్రారంభిస్తామని, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌లు ప్రారంభించామని, శుక్రవారం నుంచి నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తామని కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు.

సిఐటియు జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి - అచ్చంపేట

విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభ జయప్రదం కోసం మండలంలోని చెరుకుపల్లి గ్రామంలో మంగళవారం జెండాను ఆవిష్కరించారు. ఆవిష్కరించిన నాయకులు కె.లక్ష్మీతిరుపతమ్మ మాట్లాడుతూ కార్మిక చట్టాల కోసం, కార్మికుల కోసం పోరాడే సిఐటియు మహాసభ జయప్రదానికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు టి.హనుమంతరావు, ఆర్.వెంకటేశ్వర్లు, కెకె రెడ్డి పాల్గొన్నారు.

తాగి బండి నడిపితే చర్యలు : సిఐ

ప్రజాశక్తి - మాచర్ల

నూతన సంవత్సర వేడుకలు సందర్భముగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా 31 రాత్రి 10 గంటల తర్వాత మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేస్తూ బైకులకు సైలెన్సర్లు తీసి బిగ్గరగా శబ్దాలు అల్లర్లు చేయరాదని పట్టణ సిఐ టి.వెంకట రమణ తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, మద్యం సేవించి వాహనాలు నడిపినా ఆయా వాహనాలు సీజ్ చేస్తామని, జనవరి ఒకటవ తేదీన కోర్టులో హాజరు పరుస్తామని హెచ్చరించారు. రోడ్ల పైన కేకులు కట్ చేయొద్దని, బాణసంచా కాల్చొద్దని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను రోడ్లమీదకు రానివ్వకుండా నూతన సంవత్సర వేడుకలు ఇంట్లోనే జరుపుకోవాలని సూచించారు.

భూములు రీ సర్వేపై అవగాహన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

భూములు రీ సర్వేపై రైతులకు భూ యజమానులకు రెవెన్యూ అధికారులు మంగళవారం అవగాహన కల్పించారు. సత్తెనపల్లి మండలం ఫణిదం, పెదమక్కెన గ్రామాల్లో తహశీల్ధార్ కెఎస్ చక్రవర్తి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామసభ, అనంతరం ర్యాలీ నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోమటినేని శోభారాణి శ్రీనివాసరావు, పెదమక్కెన సర్పంచ్ మందడపు అన్నపూర్ణ సాంబశివరావు, గర్నెపూడి సర్పంచ్ గుగ్గిలం అంకమ్మరావు, ఫణిదం సర్పంచ్ బుల్లిబాబు, మాజీ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పెదమక్కెన గ్రామ సభలోమాట్లాడుతున్న తహశీల్ధార్ చక్రవర్తి

ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ కోసం ధర్నా

ప్రజాశక్తి - యడ్లపాడు

కేంద్ర ప్రభుత్వం ఇటీవల తెచ్చిన కొత్త ఉపాధి పథకాన్ని రద్దు చేయడంతోపాటు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య, నాయకులు డి.వరహాలు మాట్లాడుతూ పేదల పొట్టగొట్టేలా నూతన పథకాన్ని తెచ్చిందన్నారు. పాత చట్టాన్ని పునరుద్ధరించి బడ్జెట్‌లో నిధులు పెంచాలని, ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రోజువారి వేతనం రూ.600 ఇవ్వాలన్నారు. పేదలకు పని హక్కును దూరం చేయొద్దని కోరారు.

వినతిపత్రం ఇస్తున్న ప్రజాసంఘాల నాయకులు

అనంతరం అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో పి.సాంబశివరావు, సిహెచ్.నాగేశ్వరావు, ఎన్.వెంకయ్య, పి.శ్రీనివాసరావు, ఆర్.ఆంజనేయులు, ఎన్.కాళిదాసు, పుల్లయ్య, జె.శంకరరావు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశంలో ప్లెక్సీల రగడ

ప్రజాశక్తి - వినుకొండ



పురపాలక సంఘం కౌన్సిల్ హాల్లో మంగళవారం సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ దస్తగిరి అధ్యక్షతన జరిగింది. అజెండాలోని అంశాలు చదువుతున్న సమయంలో వైస్ చైర్మన్ గాబ్రెల్, రాజేష్ కన్నా, వైసిపి కౌన్సిలర్లు ఎస్కే బాషా, బ్రహ్మయ్య తదితరులు ఫ్లెక్సీల తొలగింపు అంశాన్ని లేవనెత్తారు. సంక్రాంతి, నూతన సంవత్సరం సందర్భంగా తాము ఏర్పాటు చేసుకున్న బ్యానర్లను ఎందుకు తొలగించారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. వార్డ్ కౌన్సిలర్‌గా మాకు అందాల్సిన గౌరవం దక్కటం లేదని, ప్రొటోకాల్ పాటించడం లేదని ధ్వజమెత్తారు. మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ సమాధానమిస్తూ వైసిపి ఫ్లెక్సీలు తొలగించే సమయంలో తాను లేనని, సమయం గడిచిందని సిబ్బంది తొలగించి ఉండవచ్చని అన్నారు. ఇదిలా ఉండగా వేసిన ఫ్లెక్సీలో తన ఫొటో లేనప్పుడు నేను ఎందుకు ఫ్లెక్సీలకు అనుమతించాలని చైర్మన్ దస్తగిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అంశంపైనే ఎక్కువసేపు వాగ్వాదాలు జరిగాయి.

వంద కుటుంబాలకు ఒక ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పర్యటనపై అధికారులతో కలెక్టర్ సమావేశం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పల్నాడు జిల్లా పర్యటన దృష్ట్యా ప్రతి మండలంలో ఒక వంద కుటుంబాలతో క్లస్టర్‌లను తయారు చేసి అక్కడ అందుబాటులో ఉన్న వనరులతో ప్రాసెసింగ్ యూనిట్లు ప్రారంభించటానికి జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా జిల్లాలోని సంబంధిత అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. డిఆర్‌డిఎ పీడీ ఝాన్సీరాణి మాట్లాడుతూ 28 మండలాల్లో 28 క్లస్టర్లు అన్ని వైవిధ్యంగా ఉండేలా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. జనాభా ఆధారంగా ఎక్కువ మంది ఏం చేస్తారని తెలుసుకొని ఆ ప్రాంతంలో అదే పరిశ్రమ పెట్టి ప్రతి వంద మంది డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఇందుకోసం వ్యవసాయ, ఉద్యాన,పరిశ్రమలు శాఖ, పశుసంవర్ధక శాఖ, ఫిషరీస్, బ్యాంకర్లను పరిచయం చేయాలని ఎల్‌డిఎంను కలెక్టర్ కోరారు. సమావేశంలో డ్వామా పీడీ ఎం.సిద్ధలింగ మూర్తి, మెప్మా పీడీ మురళీకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, ఉద్యాన శాఖాధికారి వెంకటరావు, పశు సంవర్ధక శాఖాధికారి శ్రీనివాసరావు, పరిశ్రమల శాఖ జిల్లా అధికారులు శ్రీనివాస్, నవీన్, ప్రకృతి వ్యవసాయ శాఖ అధికారిని అమలకుమారి పాల్గొన్నారు.

4న చలో విశాఖలో కార్మిక ర్యాలీ, సభ

సిఐటియు జాతీయ మహాసభ జయప్రదం కోరుతూ విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరుగు సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని, సిఐటియు రాష్ట్ర నాయకులు వై నేతాజీ పిలుపునిచ్చారు. మంగళవారం ఎంటిఎంసీ పరిధిలోని గుండిమెడ గ్రామంలో మహాసభల మైకు ప్రచార కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సిఐటియు తాడేపల్లి మండల కన్వీనర్ పల్లె కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ప్రచార కార్యక్రమాన్ని ఉద్దేశించి నేతాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికుల నడ్డి విరిచే నాలుగు లేబర్ కోడ్లను నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆయన విమర్శించారు. ఒకవైపున దేశ సంపదను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతూ, కార్మిక చట్టాలను కాలరాస్తూ లేబర్ కోడ్ లు తీసుకురావడం ప్రభుత్వ పారిశ్రామిక రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం పూనుకుందని ఆయన ఎద్దేవా చేశారు. కార్మికులపై పని గంటల భారాన్ని పెంచుతూనే ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ , బడా కంపెనీలకు అనుకూలంగా చట్టాలు చేస్తున్న మోడీ విధానాలను దేశవ్యాప్తంగా కార్మికులు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. విశాఖలో జరగబోయే సిఐటియు మహాసభలలో కార్మికుల హక్కులు కాపాడాలని, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మిక లోకం ఐక్యం కానుందని అన్నారు. సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మోడీ అధికారం చేపట్టాక కార్మిక చట్టాలను మార్చడమే కాకుండా దేశ వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు నల్ల చట్టాలను తీసుకువచ్చారని అన్నారు. అనంతరం మహాసభల మైకు ప్రచారం మండలంలోని గుండిమెడ, మెల్లంపూడి, చిర్రావూరు, కుంచనపల్లి కొలను కొండ, వడ్డేశ్వరం తదితర గ్రామాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు డోకిపర్తి రాజేంద్ర బాబు, సిఐటియు మండల నాయకులు కంచర్ల సాంబశివరావు, గుడివాడ సామ్యవాదం, కెవిపిఎస్ మండల నాయకులు నాగ పోగు విజయరాజు, తాడేపల్లి మండల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మేకల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

విశాఖపట్నంలో ఈనెల 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు జరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం సాయంత్రం మంగళగిరిలో సిఐటియు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీ తెనాలి రోడ్డు నుండి ప్రారంభమై కొత్త బస్టాండింగ్ మీదగా గౌతమ్ బుద్ధ రోడ్డు మీదగా ఎన్నారై హాస్పటల్, ఆటోనగర్, ఆలాహోటల్ సెంటర్, పాత బస్టాండ్ వరకు జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ జనవరి 4వ తేదీన జరిగే బహిరంగ సభకు మంగళగిరి పట్టణం నుండి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ చెంగయ్య, సిఐటియు సీనియర్ నాయకులు జె వి రాఘవులు, సిఐటియు నాయకులు వివి జవహర్లాల్, ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలక ష?, సిఐటియు నాయకులు వై కమలాకర్, షేక్ జానీ భాష, ఎం చలపతిరావు, ఎస్ గణేష్, జి దుర్గాప్రసాద్, వై శివ నాగేశ్వరరావు, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

సిఐటియు జాతీయ మహాసభ నేపథ్యంలో నాలుగో తేదీ గొప్ప కార్మిక ప్రదర్శన, భారీ బహిరంగ సభలను కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి లక్ష్మణరావు పిలుపునిచ్చారు. మంగళవారం ఫిరంగిపురం మండల కేంద్రంలో అఖిలభారత మహాసభల ప్రచార జాతను ఆయన ప్రారంభించారు. ఈ సందరరేగా లక్ష్మణరావు మాట్లాడుతూ స్వాతంత్రానంతరం కార్మిక వర్గం ఎన్నడూ ఎదుర్కోని తీవ్రమైన కష్టాలు నేడు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పొరేట్లకు కొమ్ముకాసి కార్మిక ఉద్యోగ ఉద్యమాలను అణిచివేస్తున్నాయన్నారు. కార్మికుల ఏ ఒక్క సమస్యను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. ధరల పెరుగుదల ఆకాశాన్ని అంటుతున్నాయని కానీ కార్మికుల జీతాలు పాతాళంలో ఉన్నాయన్నారు. మరోవైపు అదానీ అంబానీ కార్పొరేట్ల ఆస్తులు వందలు రేట్లు అమాంతంగా పెరుగుతున్నాయి అన్నారు. అసమానతలు పేదరికం ఎన్నడూ లేని స్థాయిలో నేడు ఉందన్నారు. విశాఖపట్నంలో జరిగే అఖిల భారత సిఐటియు మహాసభలు కార్పొరేట్ విధానాలకు ప్రత్యామ్నాయ విధానాలు రూపొందించ బోతుందన్నారు. నాలుగు లేబర్ కోట్లు రద్దు అయ్యే వరకు కార్మిక వర్గం ఐక్యంగా పోరాటం

మంగళగిరిలో బైక్ ర్యాలీ

గుండిమెడలో ప్రచారంలో మాట్లాడుతున్న నేతాజీ

ఫిరంగిపురంలో ప్రచారం


మేడికొండూరులో

దుగ్గరాల ప్రచారంలో మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు బి ఇబ్రహీం, సిహెచ్ రామారావు, రాజేశ్వరరావు, శ్రావణ్ కుమార్, గంగయ్య, మరియ దాసు, కొండయ్య, యేసు, వెంకటేశ్వరమ్మ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల

సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు విశాఖపట్నంలో జరుగుతున్న, మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్రమైన దుగ్గిరాలలో ప్రచార జాత జరిగింది. కార్మికులను, ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర అనంతరం కార్మిక వర్గం ఎన్నడూ, ఎదుర్కోని తీవ్రమైన కష్టాలు నేడు ఎదుర్కొంటున్నారని చెప్పారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పోరేట్లకు కొమ్ముకాసి కార్మిక ఉద్యమాలను అన్నివేస్తున్నాయని కార్మికులకు ఈ ఒక సమస్యను కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించకుండా కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని,

ప్రజాశక్తి - చేబ్రోలు, కొల్లిపర

జనవరి 4న జరిగే చలో విశాఖకు, కార్మికులు పెద్ద సంఖ్యలో కదిలి రావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ కార్మికులకు విజ్ఞప్తి చేశారు . మంగళవారం తెనాలిలో ప్రారంభమైన జాత కొల్లిపర, దుగ్గిరాల మీదిగా చేబ్రోలు చేరింది . ఈ సందరరేగా సిడబ్ల్యుసి గూడెం , నారాకోడూరు , చేబ్రోలు సెంటర్లో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎస్కే మస్తాన్వలి, హనుమంతరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మేడికొండూరు

మేడికొండూరు మండల కేంద్రంలో ఆటో ప్రచార కార్యక్రమం సిఐటియు నాయకులు మస్తాన్వలి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు బొట్ల రామకృష్ణ మాట్లాడుతు విశాఖ నగరంలో నాలుగో తేదీ బహిరంగ సభకు కార్మికులందరూ రావాలని పిలుపునిచ్చారు.

8న జెడ్‌పి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జనవరి 8వ తేదీన నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి జ్యోతిబసు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అదే రోజున ఒకటవ, ఏడవ స్టాండింగ్ కమిటీ సమావేశాలు కూడా జరుగుతాయని చెప్పారు. ఉదయం 9:30 గంటలకు స్టాండింగ్ కమిటీ సమావేశాలు ప్రారంభమవుతాయని అన్నారు. అనంతరం సాధారణ సర్వసభ్య సమావేశం ఉదయం 11.30 గంటల నుండి జరుగుతుందని ఆయన చెప్పారు. సభ్యులందరూ సమావేశాలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నిరసనలో పాల్గొన్న ఉద్యోగులు

బ్యాంకుల్లో ఖాళీలను భర్తీ చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

దేశ వ్యాప్తంగా యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకు యూనియన్స్ (యుఎఫ్‌బియు) పిలుపులో భాగంగా మంగళవారం స్థానిక నగరంలెంలోని ఎస్‌బిఐ బ్యాంకు వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బ్యాంకులలోని అన్ని విభాగాల్లో తగిన రిక్రూట్‌మెంట్ చేపట్టాలని, వారానికి 5 రోజుల పనిదినాలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో వర్క్‌మెన్, ఆఫీసర్ డైరెక్టర్ల పోస్టుల భర్తీ చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. నిరసన ప్రదర్శనలో గుంటూరు మాడ్యూల్ ఎస్‌బిఐ ఆఫీసర్స్ అసోసియేషన్ చీఫ్ రీజనల్ సెక్రెటరీ కె.ఆర్.వి.విజయకుమార్, ఎస్‌బిఐ స్టాఫ్ యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె.కోటిరెడ్డి, వివిధ సంఘాల నాయకులు వి.నరేంద్రకుమార్, పి.ఎస్.రంగసాయి, పి.కిషోర్, ఇ.రవిచంద్రారెడ్డి, ఎండి సయ్యద్ బాషా, ఎం.రాంబాబు, పి.కళ్యాణ్, రామకృష్ణ, ఎం.సాంబ శివరావు పాల్గొని ప్రసంగించారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఇకనైనా పిపిపికి స్వస్థి పలకాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజాభిప్రాయాన్ని గౌరవించి 10 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఇకనైనా పిపిపి విధానానికి స్వస్థి పలికి, ప్రభుత్వమే నిర్వహించాలని ప్రభుత్వ మెడికల్ కాలేజిల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం రామన్న పేటలోని జనచైతన్యవేదిక హాల్లో నిర్వహించిన సమావేశంలో డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పిపిపి టెండర్ల విధి విధానాలను సవరించు కుంటూ హైదరాబాద్‌కు చెందిన ఒక డాక్టర్ వేసిన బిడ్‌ను పరిశీలిస్తున్నామని, దానిని ప్రాసెసింగ్ చేయమని అధికారులను ఆదేశించామని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రకటించడాన్ని అభ్యంతరకరం అన్నారు. టెండర్ నిబంధనలను ప్రభుత్వమే ఉల్లంఘిస్తూ దారినపోయే దానయ్యలకు వందలాది కోట్లు విలువైన వైద్యశాలలు, ఆసుపత్రులను కట్టబెట్టాలనే ధోరణి ప్రభుత్వ దిగజారుడు తనానికి నిదర్శనమని అన్నారు. పిపిపి విధానాన్ని వ్యతిరేకిస్తున్న పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు, దళిత, బీసీ, గిరిజన, మైనార్టీ ప్రజా సంఘాలు, సామాజిక ఉద్యమ నేతలను, వైద్య విద్యార్థులను, ప్రముఖ వైద్యులను వివిధ రంగాలకు చెందిన మేధావులతో జనవరి 9న ఉదయం 10 గంటల నుండి విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద సామూహిక నిరసన దీక్ష నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ దీక్షను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పూర్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరి రక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ పి.వి రమేష్ ప్రారంభిస్తారని తెలి పారు. సమావేశంలో రాష్ట్ర కో- కన్వీనర్లు వి.లక్ష్మణరెడ్డి, కె.ఎస్ లక్ష్మణరావు, కె. వినయ్‌కుమార్, డాక్టర్ వసుంధర కుర్ర పాల్గొన్నారు.

పోరాటాలతోనే నూతన ఆకాంక్షలను సాధించుకుందాం

ప్రజాశక్తి-గుంటూరు

పోరాటాల ద్వారానే నూతన సంవత్సర ఆకాంక్షలను నెరవేర్చుకోగలమని మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు అన్నారు. సిఐటియు 18వ అఖిలభారత మహాసభ సందర్భంగా 'నూతన సంవత్సర ఆకాంక్షలు-సవాళ్లు' అనే అంశంపై సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని కొరటాల మీటింగ్ హాల్లో మంగళవారం సిటియు జిల్లా ప్రధానకార్యదర్శి దండా లక్ష్మీనారాయణ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పాలన ప్రజలకు, ముఖ్యంగా పేదల జీవనానికి పెనుసవాలుగా మారిందన్నారు. రైతులు, కార్మికులు, ఇతర పేదలకు ఉన్న చట్టాలను రద్దు చేస్తుందని, ధరలు పెంచుతుందని, అంబానీ, అదాని వంటి బడా కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతుందన్నారు. ప్రజలు ప్రశ్నించకుండా మతం పేరుతో పక్కదారిపట్టిస్తుందన్నారు. మెడికల్ అండ్ సేల్స్ రిప్రజంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కుమార్ మాట్లాడుతూ సహజ సంపదను అదానీ, అంబానీలకు కేంద్ర ప్రభుత్వం కారుచౌకగా అప్పజెప్తుందన్నారు. అంత కాకుండా రైల్వేలు, పోర్టులు, రోడ్లు, విమానయానం, విద్యుత్ తదితర కీలక రంగాలన్నీ ప్రైవేటుకు అప్పగిస్తుందన్నారు. ప్రైవేటీకరణ ద్వారా భవిష్యత్‌లో ప్రజలకు మరింత భారాలు పడతాయన్నారు. స్వచ్ఛమైన గాలి పీల్చిలేని స్థితిలోకి ప్రభుత్వాలు నెట్టాయని, ఢిల్లీ దుస్థితే దీనికి ఉదాహరణ అన్నారు. డాలర్‌తో పోల్చితే రూపాయి ధర నానాటికీ క్షీణిస్తుందన్నారు. వివికె సురేష్ మాట్లాడుతూ మన జీవితం 24 గంటలు గడవటంలో వేలాదిమంది కార్మికుల శ్రమదాగి ఉందని, అటువంటి కార్మికుడిని కట్టు బానిసగా మార్చే లేబర్ కోడ్లను కేంద్ర రాష్ట్ర

సురేష్ దంపతుల్ని సత్కరిస్తున్న లక్ష్మణరావు, వివిధ సంఘాల నాయకులు

ప్రభుత్వాలు తీసుకొస్తుంటే వాటిని తిప్పికొట్టేందుకు జరిగే ఏ ఒక్క చిన్న పోరాటంలో నైనా పాల్గొనటమే ప్రతి ఉద్యోగ కార్మికుడి ముందున్న కర్తవ్యం అన్నారు. నూతన సంవత్సరం ప్రజల జీవన ప్రమాణాలు, ప్రజల మధ్య ఐక్యతను తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.అనంతరం ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు వివికె.సురేష్‌ను పలు సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైదాంతిక విలువలకు కట్టుబడి, ప్రజల మధ్యలో ప్రజల కోసం పనిచేయటంలో ఉన్నంత విలువ మరెక్కడా లేదని సురేష్ అన్నారు. యూనియన్‌లో పనిచేయడం సామాజిక స్పృహతో మెలగటం, ప్రజల పట్ల అంకితభావంతో పనిచేయటం మరింత తోడ్పడిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు అందరూ నడుం బిగించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, కోశాధికారి ఎం.సాంబశివరావు కార్యదర్శులు జి రమణ, వై.నేతాజీ, బి.ముత్యాలరావు, ఎం.భాగ్యరాజ్, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, సిహెచ్ నాగబ్రహ్మాచారి, వివిధ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నాకు బొకేలు వద్దు.. పుస్తకాలు తెండి..

తనను కలవడానికి వచ్చేవారికి పల్నాడు కలెక్టర్ పిలుపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న తనను కలవడానికి వచ్చే వారు పుష్పగుచ్చాలు, పండ్లు, స్వీట్లు, శాలువాలు తీసుకురావద్దని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా కోరారు. వాటికి బదులుగా ఒకటి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలను విరాళంగా అందించాలని సూచించారు. సేకరించిన పుస్తకాలను జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల లైబ్రరీలకు అందజేస్తామన్నారు. నూతన సంవత్సరాన్ని ఆర్భాటాలతో కాకుండా, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలతో ప్రారంభించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

సిఐటియు అఖిల భారత మహాసభ జయప్రదం కోసం ప్రచారం

ప్రజాశక్తి - పెదకూరపాడు

సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడులో మంగళవారం ప్రచారం చేశారు. సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు మల్లేశ్వరి, ఇతర నాయకులు కరపత్రాలను పంపిణీ చేశారు. 4వ తేదీన జరిగే కార్మికర్యాలీ, బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.సూరిబాబు, శ్రీనివాసరావు, బేకరీ నజీర్ పాల్గొన్నారు.

గేమ్స్-స్పోర్ట్స్ మీట్‌లో ఈశ్వర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఎఎంరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఇటీవల నిర్వహించిన గేమ్స్ - స్పోర్ట్స్ మీట్ - 2025లో స్థానిక ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ విద్యార్థులు జయకేతనం ఎగురవేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈ క్రీడల్లో పల్నాడు, పరిసర జిల్లాల నుండి అనేక డిప్లొమా కళాశాల టీంలు పాల్గొనగా తమ కళాశాల డిప్లొమా విద్యార్థిని ఎం.నాగలక్ష్మి రన్నింగ్ విభాగంలో మొదటి స్థానం, ఖోఖో, త్రోబాల్‌లో డిప్లొమా గర్ల్స్ ప్రథమ స్థానాన్ని, కబడ్డీలో డిప్లొమా బాయ్స్ ప్రథమ స్థానాన్ని, బి.టెక్ విద్యార్థినులు ఖోఖో విభాగంలో విజేతలుగాను, త్రోబాల్‌లో రన్నర్స్‌గాను నిలిచారని వివరించారు. ఎం.నాగలక్ష్మిని ఇతర టీంలను కళాశాల చైర్మన్ షేక్. మీరావలి, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, పీడీలు గంగాధరరావు, డి.మహేష్ అభినందించారు.

సందర్శకులతో ఆలయాలు కిటకిట

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్ : వైకుంఠ ఏకాదశి సందదర్భంగా మంగళవారం సందర్శకులతో ఆలయాలు కిటకిటలాడాయి. వీరికి అసౌకర్యం కలగకుండా కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తెల్లవారుజామున నుంచే సందర్శకుల రాక మొదలవ్వగా ప్రసాదాలు పంపిణీ చేశారు.

జనవరి చివరి వారంలో 'పల్నాడు చరిత్ర కాంగ్రెస్' సమావేశాలు

ప్రజాశక్తి - మాచర్ల

పల్నాటి గత కీర్తిని నేటి తరాలకు తెలియజెప్పేందుకు 'పల్నాడు చరిత్ర కాంగ్రెస్' పేరిట సభలు నిర్వహించి, గ్రంథాలు ప్రచురించనున్నట్లు మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ తెలిపారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డు రామాలయ సామాజిక మందిరంలో మంగళవారం జరిగిన సాహిత్య, సాంస్కృతిక సమావేశం రిటైర్డు డిప్యూటి డిఈవో గాదె రామకృష్ణారావు అధ్యక్షతన నిర్వహించారు. మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతమంటే కక్షలు, కార్పాణ్యాలు, ఫ్యాక్షనిజంతో కూడిన రాజకీయాలనే అపోహ ఇప్పటి తరంలో ఉందన్నారు. పల్నాటి చారిత్రక ఔనత్యాన్ని భావిత రాలకు చాటాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బ్రహ్మనాయునికి పూర్వమే మూడు వేల సంవత్సరాల క్రితం

సన్మానం పొందుతున్న డొక్కా మాణిక్యవరప్రసాద్

ఇక్కడ కళలు, సాహిత్యం, సామాజిక ఐక్యత ఫరడవిల్లిందని తెలిపారు. ఇప్పటి తరాలకు పల్నాటి గత చరిత్ర గొప్పతనాన్ని తెలిపే విధంగా సాహితివేత్తలు, కవులు, రచయితలతో ఒక ప్రత్యేక కమిటి ఏర్పాటు చేయునున్నట్లు ప్రకటించారు. మాచర్లలో 'పల్నాడు చరిత్ర కాంగ్రెస్' పేరిట జనవరి చివరివారంలో రెండ్రోజుల పాటు సభలను నిర్వహించేందుకు రూపకల్పన చేస్తున్నామని, ఈ సభలకు వివిధ ప్రాంతాల నుండి సాహితివేత్తలు, కవులు, కళాకారులు ప్రజాప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. పల్నాడు చరిత్రపై పరిశోధన గ్రంథాన్ని రూపొందించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఇటువంటి చారిత్రక కార్యక్రమాల్లో పాల్గొని భావితరాలకు పల్నాటి గొప్పతనాన్ని చాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్, రిటైర్డు ఎంఈవో వేముల నాగయ్య, సాహితివేత్తలు వైకెఎచ్ మోహన్‌రావు, బెజ్జంకి జగన్నాథాచార్యులు, పావులూరి సతీష్‌బాబు, కేళం ఆదినారాయణ, పోలే కిరణ్‌కుమార్, ఉప్పుతోళ్ల రమేష్, గాదె కిరీటిరెడ్డి, జక్కా శ్రీనివాసరావు, లెక్చరర్ రత్నకుమారి, ఓరుగంటి చెన్నకేశవరావు పాల్గొన్నారు.

పత్రాల్లేని, వ్యత్యాసం ఉన్న ఎరువులు సీజ్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

పట్టణంలో పలు ఎరువుల దుకాణాలను, ఎరువుల గోడౌన్లను, నిల్వ కేంద్రాలను పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు ఎడిఎ పి.మురళీకృష్ణ, కమిషనర్ కార్యాలయం ఎఓ కె.వెంకటరావు, మాచర్ల ఎడిఎ వి.జగదీశ్వరరెడ్డి, మాచర్ల ఏఓ డి.పాపకుమారి మంగళవారం సంయుక్తంగా తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ రిజిస్టర్, బిల్లులు, లైసెన్సులు ఇతర అనుమతి పత్రాలను పరిశీలించారు. ఎరువుల భౌతిక నిల్వల్లో వ్యత్యాసం వల్ల 57.23 లక్షల విలువ గల160 మెట్రిక్ టన్నుల ఎరువుల అమ్మకాలను నిలిపేశారు. ఎంఆర్‌పికి మించి విక్రయించొద్దని, ఇతర జిల్లాలకు, రాష్ట్రాలకు అక్రమ రవాణా చేయరాదని, అక్రమంగా యూరియా నిల్వ చేయరాదని హెచ్చరించారు. తనిఖీల్లో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.మార్కండేయులు, ఎంపీఈఓ జి.ప్రతాప్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - నకరికల్లు

యూరియాను ఎంఆర్‌పికి మించి అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీలర్లను వ్యవసాయ విజిలెన్స్ అధికారి పి.మురళీకృష్ణ హెచ్చరించారు. స్థానిక మహిత ట్రేడర్స్ ఎరువుల దుకాణంలో మంగళవారం తనిఖీల సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన పత్రాలు రికార్డులు, లేని కారణంగా రూ.14 లక్షల 9,400 విలువ చేసే పురుగుమందులు, రూ.78,500 ఎరువులను సీజ్ చేసి 6ఎ కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఎరువు షాపులలో స్టాక్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ రేట్ గుంటూరు ఏవో కె.వెంకట్రావు, మండల వ్యవసాయ శాఖ అధికారి దేవదాసు పాల్గొన్నారు.

తమ్మవరంలో ఎమ్మెల్యే ప్రవీణ్ పర్యటన

ప్రజల నుండి అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ప్రవీణ్‌కుమార్

ప్రజాశక్తి - పెదకూరపాడు

ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అధికారులను ఆదేశించారు. మండలంలోని తమ్మవరం గ్రామంలో 'ప్రజల వద్దకు ఎమ్మెల్యే ప్రవీణ్' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. స్థానికులను కలిసి వారి సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. 20 అర్జీలు అందగా వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీల్లో పింఛన్ల కోసం 6, పంచాయతీరాజ్ సమస్యలపై 6, రెవెన్యూ సమస్యలపై 5, ఇళ్ల స్థలాలపై 2, ఇంటి కోసం ఒకటి చొప్పున అందాయి. తహశీల్దార్ ఎన్.ధనలక్ష్మి, డిప్యూటీ ఎంపిడిఒ శరత్, టిడిపి మండల అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

పార్టీ పదవుల్లో మహిళలకు ప్రాధాన్యం

వైసిపి అకృత్యాలపై పోరాడి, కూటమి విజయానికి కష్టించి పనిచేసిన తెలుగు మహిళలకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యమిస్తున్నట్లు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ టిడిపి కార్యదర్శిగా నియమితులైన పెదకూరపాడుకు చెందిన నాదెండ్ల కల్పన కూటమి నేతలు, మహిళలతో కలసి మంగళవారం ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం కలిసి సత్కరించారు. కార్యక్రమంలో నాయకులు బి.రాంగోపాలరావు, జి.బాబు, ఎం.సత్యం, వై.రత్నకుమార్, బుల్లిబాబు, బాబురావు, సుధారాణి పాల్గొన్నారు.

టెన్నికాయిట్‌లో ఎంఎఎం విద్యార్థినుల ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక క్రీడా ఉత్సవాల్లో నిర్వహించిన టెన్నికాయిట్ పోటీల్లో స్థానిక ఎంఎఎం ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థినులు గౌరి నాగప్రసన్న, యశ్వంతి ద్వితీయ బహుమతి సాధించారని కళాశాల చైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు మంగళవారం తెలిపారు. గుంటూరులోని ఆర్.వి.ఆర్.జె.సి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ నిర్వహించిన కలొరిడో -2కె25 ఉత్సవంలో తమ కళాశాల విద్యార్థినులు ప్రతిభను చూపారన్నారు. విజేతలను శేషగిరిరావుతోపాటు కాలేజీ డైరెక్టర్ దరువూరి శ్రావ్య, ప్రిన్సిపల్ డాక్టర్ సాదినేని రామారావు, పీడీ కె.సన్నీ డేనియల్, అధ్యాపకులు అభినందించారు.

వినుకొండలో టిటిడి కళ్యాణ మండపం నిర్మించాలని చైర్మన్‌ను కోరిన జీవీ

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని ఎన్ఎస్‌పి స్థలంలో టిటిడి కళ్యాణ మండపం నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతూ టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడుకు స్థానిక ఎమ్మెల్యే అయిన ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మంగళవారం వినపత్రం అందించారు. వైకుంఠ ఏకాదశి శ్రీ వారిని దర్శించుకున్న అనంతరం బిఆర్.నాయుడును జీవీ ఆంజనేయులు కలిశారు. వినుకొండలో కళ్యాణ మండపం నిర్మాణానికి సిఎం చంద్రబుకు రూ.3.2 కోట్ల కేటాయింపుకు సిఫార్సు చేశామని, నిధుల కేటాయింపు అంశాన్ని టిటిడి బోర్డు సమావేశంలో చర్చిస్తామని బిఆర్ నాయుడు హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా వినుకొండ నియోజకవర్గంలో దేవాలయాలు లేని గ్రామాల్లో శ్రీవారి ఆలయాలు నిర్మించాలని జీవీ ఆంజనేయులు కోరారు. దళిత, గిరిజన ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి టిటిడి బోర్డు నిర్ణయించిందని, దీనికోసం శ్రీవాణి ట్రస్ట్ నిధులను ఉపయోగిస్తున్నామని, వినుకొండ నియోజ వర్గంలో దేవాలయాలేని గ్రామాలు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోనూ ఆలయాలు నిర్మిస్తామని చైర్మన్ చెప్పారు.

మార్చి నాటికి గృహ లక్ష్యాలు పూర్తి చేయాల్సిందే

ప్రజాశక్తి-గుంటూరు

గృహ నిర్మాణంపై సంబంధిత అధికారులతో మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆప్షన్ 3 గృహాలలో స్టేజ్ డివియేషన్ ఉన్నవాటిని గుర్తించి వాటిని సరిచేసి పనులు వేగవంతం చేయాలన్నారు. కాంట్రాక్టర్లు ఒప్పందం మేరకు పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పునాదుల వద్ద నింపటానికి జిందాల్ సంస్థతో సమావేశం నుండే ఫోన్‌లో మాట్లాడి ఫ్లైయాష్ సరఫరా చేయాలని తెలియజేయగా సంస్థ వెంటనే అంగీకారం తెలియజేసింది. సంస్థ నుండి నిబంధనలు మేరకు యాష్ పొంది సంబం ధిత కాంట్రాక్టర్‌లు తక్షణం పనులు పూర్తి చేయాలని అన్నారు. పూర్తి చేసిన గృహాల వద్ద కనీస అవసరాలు కల్పించాలన్నారు. ఇసుక సరఫరాలో ఇబ్బందులు లేవని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన 5 లక్షల గహాల నిర్మాణంలో భాగంగా గుంటూరు జిల్లాలో ఎక్కువ సంఖ్యలో గృహాలు పూర్తి చేసి ఆదర్శంగా నిలవాలని అన్నారు. సమావేశంలో గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జె.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ఆప్షన్ 3 క్రింద 30 వేల ఇళ్లు ఉన్నాయని, ఎక్కువ గృహాలకు ఫిల్లింగ్ చేయకుండా డివియేషన్ ఉన్నాయని గుర్తించడం జరిగిందని చెప్పారు. జిల్లాలో 7,092 గహాలు లబ్ధిదారులకు అప్పగించడం జరిగిందని వివరించారు. సమావేశంలో జీఎంసి అడిషనల్ కమిషనర్ చల్లా ఓబులేసు, డిఆర్ఓ ఎన్ఎస్‌కె.ఖాజావలి, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, ఆర్‌డిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత చదువులకు పదో తరగతి కీలకం

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్

భవిష్యత్తులో ఉన్నత చదువులకు పదవ తరగతి కీలకమని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. మంగళవారం స్థానిక ఏ.టి అగ్రహారం, ఎస్.కే.బి.ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తమీమ్ అన్సారియా సందర్శించి, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. తరగతి గదులు పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి పరీక్షలకు సన్నద్ధత వివరాలను తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ పదవ తరగతిలో సాధించిన మార్కులు భవిష్యత్తులో ఉన్నత చదువులకు, ఉపాధి అవకాశాలకు కీలకమవుతాయని, ప్రతి ఒక్కరు శ్రద్ధగా చదువుకొని రానున్న పదవతరగతి పరీక్షలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించాలని అన్నారు. పదో తరగతి పరీక్షలకు ప్రణాళిక ప్రకారం చదువుకోవాలన్నారు. అసెస్మెంట్ పరీక్షలు బుక్‌లెట్‌లో కాకుండా మాక్‌టెస్ట్ పరీక్షలు ప్రత్యేకంగా నిర్వహించాలని, లెక్కలు, బయాలజీ సైన్సు, హిందీ తరగతులు అదనంగా నిర్వహించాలని, సాయంత్రం స్టడీ అవర్స్‌లో అల్పాహారం అందించాలని విద్యార్థులు కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ విద్యార్థులు తెలిపిన విధంగా మాక్‌టెస్ట్ పరీక్షలు ప్రత్యేకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులతో ప్రధానోపాధ్యాయులు ప్రత్యేకంగా మాట్లాడి వారికి అవసరమైన సబ్జెక్టులలో అదనపు తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని డీఈఓను ఆదేశించారు. స్టడీ అవర్స్ సమయంలో అల్పాహారం అందిస్తామని కలెక్టర్ తెలియజేశారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ సలీంభాష, ఎంఈఓ ఖుద్దూస్, పాఠశాల హెచ్‌ఎం ఖాజావలి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎపిజిఇఎస్ఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చాంద్‌బాషా

ప్రజాశక్తి-గుంటూరు

చాంద్‌బాషాను అభినందిస్తున్న నాయకులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మంగళవారం గుంటూరులో నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో సయ్యద్ చాంద్‌బాష మాట్లాడుతూ ఉద్యోగుల హక్కులే ధ్యేయంగా పనిచేసి ఉద్యోగ, ఉపాధ్యాయ, విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా చాంద్‌భాషాకు రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు, ఇతర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎస్‌టిపి ప్లాంట్‌ను పరిశీలించిన సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక రామలింగేశ్వరపేట శివారు పూలే కాలనీ సమీపంలో నిర్మించిన వేస్ట్ వాటర్ శుద్ధీకరణ ప్లాంటును సబ్ కలెక్టర్ సంజన సింహ మంగళవారం పరిశీలించారు. ప్లాంట్ పనిచేసే తీరు, దాని కెపాసిటీ తదితర వివరాలను కమిషనర్ జె రామ అప్పలనాయుడు ద్వారా తెలుసు కున్నారు. అదేవిధంగా పదవ వార్డులో ఇంటి నుంచి వెలువడే వ్యర్థాలను ఎరువుగా మార్చే ప్రక్రియను ఆమె పరిశీలించారు. హెూమ్ కంపోస్టింగ్ పై పురపాలక సంఘం ద్వారా మహిళలకు కల్పించే అవగాహన వివరాలు తెలుసుకున్నారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని డంపింగ్ యార్డ్ ను ఆమె పరిశీలించారు. యార్డుకు తరలించే వ్యర్థాలు, అవి ఎరువుగా మారే కంపోస్టింగ్ విధానాన్ని పరిశీలించారు. ఆమె వెంట కమిషనర్ తో పాటు పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు వర్తింపజేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

హైకోర్టు తీర్పు సిపిఎస్ ఉద్యోగులందరికీ వర్తింప జేయాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ చాంద్ బాష మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయలకు విడుదల చేసిన డిఎ, కరువు భత్యం ఏరియర్స్‌ను సిపిఎస్ ఉద్యోగులకు అందరికీ చెల్లించాలని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పు ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే రిటైర్మెంట్ ఉద్యోగులకు కూడా డి ఎ ఏరియర్స్ ను కూడా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సినేషన్

ప్రజాశక్తి- తాడేపల్లి

రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ శక్తి అనే పేరుతో 9 సంవత్సరాల నుండి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నిరోధక వ్యాక్సిన్ ను పూర్తిగా ఉచితంగా అందించడం జరుగుతోందని రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు శెట్టి రామకృష్ణ, ఫాస్ట్ ప్రెసిడెంట్ మున్నంగి వివేకానంద రెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లి కె.వి.ఆర్.జడ్. పి హై స్కూల్, సీతానగరం, రామకృష్ణ మిషన్ హై స్కూల్, మహానాడు నేతాజీ స్కూల్, చిర్రావూరు ప్రభుత్వ పాఠశాలలో బాలికలకు (విద్యార్థులకు) డాక్టర్ సుధా, డాక్టర్ స్వాతి చందన, డాక్టర్ కూచిపూడి మనోజ్ఞ, అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సిన్‌ను తల్లిదండ్రుల అనుమతితో 9 నుంచి 15 సంవత్సరాలలోపు ప్రతి బాలిక సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేరు నమోదుచేయించు కునేందుకు డిసెంబర్ 31వ తేదీలోపు సంప్రదించాలని కోరారు. వివరాలకు కోసం ఈ క్రింది నంబర్స్ ని 9948074365,9703934444, 9032331199, 8466812222, సంప్రదించవచ్చు అని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ తాడేపల్లి ప్రతి నిధులు పలగాని శ్రీకాంత్, జొన్న రాజేష్, కాట్రగడ్డ శివన్నారాయణ, రమేష్, శెట్టి కేశవరావు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

కనీస సౌకర్యాలూ కల్పించ లేదు

మంగళగిరి దేవస్థాన క్యూలో కళ్లు తిరిగి పడిపోయిన సందర్శకురాలు

ప్రజాశక్తి - మంగళగిరి : మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు శంకు తీర్థం కోసం క్యూ లైన్ లో సుమారుగా గంటల తరబడి మహిళా యాత్రికురాలు ఉండడం వల్ల కళ్ళు తిరిగి కిందపడిన వైనం మంగళవారం జరిగింది. కనీసం దేవస్థానం అధికారులు యాత్రికుల కోసం మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయలేదు. తాగునీటి సౌకర్యం ఒకే స్థలం వద్ద ఏర్పాటు చేయడం జరిగింది. ఇంకా ఎక్కడ ఏర్పాటు చేయకపోవడంతో మంచినీళ్ల యాత్రికులకు అందు బాటులో లేకుండా పోయాయి. కనీసం తాగటానికి ఎలాంటి పానీయాలు కూడా ఏర్పాటు చేయలేదు. పలువురు మహిళా యాత్రికులు దేవస్థానం అధికారులు ఏర్పాటు చేసిన సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు.

17 మందికి తోపుడుబళ్లు అందజేత

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల టిడిపి మాజీ అధ్యక్షులు జొన్నలగడ్డ కిరణ్ కుమార్ 15 మంది నిరుపేదలకు తోపుడుబళ్ళు, ఇద్దరికి టిఫిన్ బళ్ళను మంగళవారం అందజేశారు. మండలంలోని దొండపాడు, వెలగపూడి,మందడం,తుళ్లూరు గ్రామాలకు చెందినవారు చిరు వ్యాపారాలు చేసుకునేందుకు బళ్ళు అందజేయడం జరిగిందని కిరణ్ కుమార్ చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు జమ్ముల అనిల్ కుమార్, కొల్లి నరేంద్ర, నల్లూరి మధు, గద్దె వెంకటేశ్వరరావు, త్రిపురనేని సుబ్బారావు, బండారు వెంకటేశ్వరరావు, కారుమంచి నరేంద్ర, ఇడుపులపాటి వెంకయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ నిధులతో శ్మశానానికి ప్రహరీ

ప్రజాశక్తి - తెనాలి

ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతుల కల్పనతో 20 శాతం బాలికా విద్య పెరిగిందని సెంట్రల్ టాక్స్ కమిషనర్ పులిపాక ఆనంద కుమార్ చెప్పారు. స్వచ్ఛభారత్ నిధులు రూ 10 లక్షలతో చేపట్టిన మండల పరిధిలోని మల్లెపాడు గ్రామ శ్మశాన వాటిక ప్రహరీ గోడ శంకుస్థాపనలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా శ్మశాన వాటికలు అభివృద్ధి కావాలన్నారు. పచ్చదనం పెంచేందుకు శ్మశాన వాటికలో కొబ్బరి చెట్ల పెంపకానికి ప్రత్యేకంగా రూ.లక్ష కేటాయి ంచినట్లు చెప్పారు. కార్యక్రమంలో గుంటూరు ఆడిట్ సర్కిల్ సూపరింటెండెంట్ లు మొహమ్మద్ అస్లం ఉస్మాని, సాయిచరణ్, షబ్బీర్ షేక్, కొప్పిశెట్టి రామారావు, టి రాజీవి, వి రేవతి, యన్ సుధీర్ కుమార్, జే వి సతీష్ కుమార్ , యం కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు యూరియా అమ్మితే చర్యలు

ప్రజాశక్తి - ఫిరంగిపురం

.ఫిరంగిపురంలోని ఎరువులు మరియు పురుగు మందుల అమ్మకాల దుకాణాలను గుంటూరు రెగ్యులర్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం మోహన్ రావు, మరియు జె.వాసంతి తనిఖీ చేసి యూరియా నిల్వలను మరియు స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించినారు. ఎన్ మోహన్ రావుమాట్లాడుతూ యూరియాని అధిక రేట్లకు విక్రయించిన ఎడల క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తెలిపినారు. అలాగే షాపులో యూరియా నిలవలను అమ్మకాలను తెలిపే బ్యానర్ను కచ్చితంగా ప్రదర్శించాలని తెలిపినారు. కార్యక్రమంలో అధికారి షేక్ సుభాని పాల్గొన్నారు.

తెనాలిలో సామాజిక తనిఖీ ప్రజావేదిక

ప్రజాశక్తి-తెనాలిరూరల్

మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని సోమవారం తెనాలి ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించారు. మండల వ్యాప్తంగా 2024 ఏప్రిల్ 1 నుంచి మార్చి 2025 మార్చి 31 వరకు అమలైన ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీలు చేపట్టారు. నవంబర్ 22 నుంచి డిసెంబర్ 29 వరకు 18 సామాజిక తనిఖీ బృందం తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులు, ఖర్చులు, కూలీలకు చెల్లించిన నిధులు తదితర అంశాలపై తనిఖీ బ ందాలు సమగ్రంగా పరిశీలించాయి. ఈ విడత ఆడిట్ కాలంలో ఉపాధి హామీ పనులపై మొత్తం రూ. 7.79 కోట్లు వ్యయం జరిగినట్లు అధికారులు తెలిపారు. సామాజిక తనిఖీల ద్వారా ఉపాధి హామీ పథకంలో పారదర్శకత బాధ్యత మరింత పెరుగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా డ్వామా పిడి వి శంకర్, జిల్లా విజిలెన్స్ అధికారులు కె హనుమంతరావు, లలిత ఏపిఓ లు శివ నారాయణ, సోమయాజులు, శ్రీనివాస్, పి విజయభాస్కర్, డిఆర్పీలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎం.బుక్ కార్మికుల దీక్ష

ప్రజాశక్తి - మంగళగిరి : తాడేపల్లి ఎం బుక్ కార్మికులకు నైట్ డ్యూటీ కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరసన దీక్ష మంగళవారం నాటికి 12వ రోజు చేరింది. ఈ సందర్భంగా కాళీ ప్లేట్లతో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. నైట్ డ్యూటీ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి వెంకటేశ్వర్లు, యూనియన్ నాయకులు బివి జయమ్మ, పార్వతి, ఖలీల్, అనిత, కనకదుర్గ పాల్గొన్నారు.

నామినేటెడ్ పోస్టు కోసం సోషల్ మీడియాలో ప్రచారం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

టిడిపి నాయకుడు వెంకటేశ్వరావుకి నామినేటెడ్ పదవి ఇవ్వాలని ఒకవేళ పదవి ఇవ్వని పక్షంలో తమ పదవులకు రాజీనామా చేస్తామని నియోజక వర్గ స్థాయిలో వివిధ పదవులలో ఉన్న నాయకులు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేస్తూ వారి వాట్స్ ఆప్ లో కూడా స్టేటస్ లు ద్వారా వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పద్దెనిమిది నెలల అవుతుంది కానీ పార్టీ కోసం కష్టపడి కేసులు నమోదు అయ్యి ఆ కేసులలో ఇప్పటికీ కోర్టు లో వాయిదాలకు తిరుగుతున్న వెంకటేశ్వరరావుకు పదవి ఇవ్వాలని కోరుతున్నారు.

392వ రోజుకు చేరిన సిమెంట్ కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

న్యాయంగా తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 392 వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను నాయకుడు కే స్టీవెన్, మరియు మహిళలు వై రమాదేవి, ఈ శారమ్మ, డి నాగమల్లేశ్వరి, కాసమ్మ ప్రారంభించారు. దీక్షల్లో మహిళలు వేమురిబ్యా,మొలక శారదా, దేరంగులరమణమ్మ, దామవరపు సువర?కుమారి,వేములలక్ష్మి కూర్చున్నారు. కార్యక్రమం లో బి అంకయ్య, షైక్సుభాని, తుపాకుల నాగేశ్వరావు, వై సాంబశివరావు, ఆశీర్వాదం, హగ్గయ్య పాల్గొన్నారు.

రూ.92 కోట్లకు పెరిగిన ఏలూరి బ్యాంకు వ్యాపారం

ప్రజాశక్తి-గుంటూరు

ఏలూరి బ్యాంకు బ్రాడీపేట శాఖ ఖాతాదారుల సమావే శంలో మంగళవారం ముఖ్యశాఖాధికారి ఎన్.సీతారామాం జనేయులు అధ్యక్షతన నిర్వహించారు. డిజిటల్ సేవలు పెంచాల్సిన అవశ్యకత ఉందని ఖాతాదారులు అన్నారు. సీతారామాంజనేయులు మాట్లాడుతూ బ్యాంకు వ్యాపారం ఈ సంవత్సరం రూ.83 కోట్ల నుండి రూ.92 కోట్లకు పెరిగిందని తెలిపారు. ముఖ్య కార్యనిర్వహణాధికారి కె.వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం విజయవాడ, ఒంగోలులో రెండు కొత్త శాఖలు ప్రారంభించటానికి ఆర్‌బిఐ అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. త్వరలో యుపిఐ సర్వీసు ప్రారంభిస్తున్నట్లు పి.వి.శర్మ తెలిపారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

సిఎంకు చెక్ అందచేస్తున్న ఘంటసాల శ్రీనివాసరావు, అలపర్తి విద్యాసాగర్

అన్న క్యాంటిన్‌కు ఎపిఎన్‌జిజిఒ జిల్లా అధ్యక్షుని విరాళం

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ఎపిఎన్‌జిజిఓ అసోసియేషన్ నాయకులు మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డివి రమణతో కలిసి గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు సిఎంను కలిశారు. అసోసియేషన్ క్యాలెండర్‌ను, సంఘ డైరీ-2026ను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్‌జిజిఓ గుంటూరు జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్ పథకానికి వ్యక్తిగతంగా రూ.50 వేల విరాళాన్ని ప్రకటించి సిఎం చంద్రబాబునాయుడికి అందచేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును సామాజిక బాధ్యతకు ఆదర్శంగా నిలిచారని సిఎం ప్రశంసించారు.ఉద్యోగ సంఘ నాయకుడిగా మాత్రమే కాకుండా, పేదల ఆకలి తీర్చే కార్యక్రమాల పట్ల స్పందించే మనసున్న వ్యక్తిగా సేవాభావాన్ని చాటుకున్నార న్నారు. కార్యక్రమంలో ఏపీఎన్‌జిఓ రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

సుమేధా హైస్కూల్లో క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధ హైస్కూల్లో నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం ఎన్‌ఎస్‌ఎస్ స్టేట్ ఆఫీసర్ డాక్టర్ మద్దినేని సుధాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సమయం విలువను, క్యాలెండర్‌ను ఎలా ఉపయోగించాలి, ప్లాస్టిక్ వ్యర్థాలను స్కూల్ పరిసరాలు, ఇంటి పరిసరాలకు దూరంగా ఉంచాలని సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. నూతన సంవత్సరంలో ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి, హెచ్‌ఎం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ సుధాకర్

ఫిబ్రవరి 5 నుండి విజ్ఞాన్ మహోత్సవ్

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు మండలం, వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఫిబ్రవరి 5 నుండి 7వ తేదీ వరకూ విజ్ఞాన్ మహోత్సవ్ నిర్వహిస్తున్నట్లు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. 'విజ్ఞాన్ మహోత్సవ్ 2కె26' పోస్టర్లను ప్రముఖ సినీ దర్శకుడు అనిల్ రావిపూడి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అనిల్ రావిపూడి మాట్లాడుతూ విజ్ఞాన్స్ కాలేజీలో నిర్వహించిన మహోత్సవ్‌లో 'చలో తిరుపతి' స్కిట్‌తో తన సినీ ప్రయాణం ప్రారంభమైందని గుర్తు చేసుకున్నారు. ఆ మహోత్సవ్ వేదికే తనకు దర్శకుడిగా గుర్తింపునిచ్చిందన్నారు. ఇటువంటి కార్యక్రమాల్లో విద్యార్థుల్లోని సాంస్కృతిక నైపుణ్యాలను వెలికి తీస్తాయని, కావున ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. విజ్ఞాన్ మహోత్సవ్‌లో పాల్గొనేందుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 50 వేల మంది విద్యార్థులు తరలివచ్చే అవకాశం ఉందని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ. నాగభూషణ్ తెలిపారు. పోటీల విజేతలకు రూ.15 లక్షలకుపైగా నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ప్రతిభను ప్రదర్శించేందుకు విజ్ఞాన్ మహోత్సవ్ ఇప్పటికే జాతీయస్థాయిలో ఒక బ్రాండ్‌గా గుర్తింపు పొందిందన్నారు. మొత్తం 80కుపైగా ఈవెంట్లు ఉంటాయన్నారు. స్పోర్ట్స్ ఫీట్‌లో పారా స్పోర్ట్స్, ట్రాక్ అండ్ ఫీల్డ్, యోగా, పారా క్రికెట్, టెన్నికాయిట్, తైక్వాండో, ఫుట్‌బాల్, ఖోఖో, హాకీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్, కబడ్డీ, టేబుల్‌టెన్నిస్, చెస్, అథ్లెటిక్స్, త్రోబాల్, మ్యూజిక్, డ్యాన్స్, డ్రామాటిక్స్, డిజిటల్ స్టోరీ టెల్లింగ్ అండ్ క్రియేటివ్ మీడియా, లిటరేచర్, విజువల్ ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, ఫ్యాషన్ డిజైన్ అండ్ స్టైలింగ్, స్పాట్‌లైట్, గేమింగ్, రోబో గేమ్స్, లిటరరీ ఈవెంట్స్ తదితర పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

విజ్ఞాన్ వర్సిటీలో మెగా విక్టరీ మాస్ సాంగ్ విడుదల

ప్రజాశక్తి-గుంటూరు

సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతున్న దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కి స్తున్న చిత్రం 'మన శంకర వరప్రసాద్‌గారు' చిత్రం ప్రచార కార్యక్రమం మంగళ వారం విజ్ఞాన్ యూని వర్సిటీలో విద్యార్థుల కోలాహలం మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దర్శకుడు అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా పాల్గొని సందడి చేశారు.తన పంచ్ డైలాగులతో ఉత్సాహపరిచారు. మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ హీరో వెంకటేష్ కీలక పాత్రల్లో కలిసి నటిస్తున్న ఈ చిత్రంలోని 'మెగా విక్టరీ మాస్ సాంగ్' చిత్ర బందం విజ్ఞాన్ యూనివర్సిటీలో గ్రాండ్‌గా విడుదల చేసింది. వేలాది మంది విద్యార్థుల సమక్షంలో జరిగిన ఈ పాటల ఆవిష్కరణ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ వేడుకల్లో దర్శకుడితోపాటు, నిర్మాత సాహు గారపాటి, కొరియోగ్రాఫర్ విజయ్ పాల్గొన్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈమాస్ సాంగ్‌ను విద్యార్థుల కేరింతల మధ్య గ్రాండ్‌గా లాంచ్ చేశారు. అనిల్ రావిపూడి మాట్లాడుతూ సంక్రాంతికి ప్రేక్షకులకు సంపూర్ణ వినోదాన్ని పంచడానికి మేము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. చిరంజీవి, వెంకటేష్ కలిసి స్క్రీన్‌పై చేసే హంగామా ప్రేక్షకులకు కన్నుల పండుగలా ఉంటుందన్నారు. ప్రచార చిత్రాలు, పాటల లాంచింగ్ కోసం వర్సిటీకి వచ్చిన చిత్రబృందానికి విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.

విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న అనిల్ రావిపూడి

ఫెడ్ బ్యాంక్ ఎదుట బాధితుల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మూడు నెలలకు ఒకసారి బ్రాంచ్ అడ్రస్సులను మారుస్తూ ఖాతాదారులను మోసగిస్తున్న ఫెడ్ బ్యాంక్ హౌసింగ్ లోన్స్ సంస్థపై కఠిన చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని నిడుముక్కల గ్రామానికి చెందిన బ్యాంకు ఖాతాదారు పిడికెటి సాంబశివరావు డిమాండ్ చేశారు. స్పందించకపోతే ఆత్మహత్య తప్పదని హెచ్చరించారు. మంగళవారం అరండల్ పేట ఎనిమిది లైన్ లోని ఫెడ్ బ్యాంక్ హౌసింగ్ లోన్ సంస్థ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. బ్యానర్ ,ప్లకార్డు చేత భూని బ్యాంకు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. తాను, తన తండ్రి బ్యాంక్ హౌసింగ్ లోన్ సంస్థ నుండి 180నెలల పాటు ఈఎంఐ రూపంలో 26 లక్షల రూపాయలు హౌసింగ్ లోన్ తీసుకున్నామన్నారు. ఇప్పటికే 23 లక్షలు కట్టామని చెప్పారు .అయితే ఏడాది క్రితం తన తండ్రి చనిపోవడంతో మిగతా డబ్బులు కట్టి ఇళ్ల పత్రాలు తీసుకునేందుకు వెళితే, ఫెడ్ బ్యాంకు అధికారులు, సిబ్బంది ,యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. లోనుకు రెండున్నర లక్షల రూపాయల ఇన్సూరెన్స్ ఉన్నప్పటికీ రెన్యువల్ లో అది లేదంటూ ముప్పు తిప్పులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము మరో 20 ,30 లక్షలు కట్టాలంటూ లెక్కలు చూపుతూ ,ఇళ్ల పత్రాలు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.

సారస్ మస్కట్‌గా మిరపకాయ

ప్రజాశక్తి-గుంటూరు

సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్ సొసైటీ (సారస్) పేరుతో జనవరి 6 నుండి 18వ తేదీ వరకూ నిర్వహిస్తున్న ప్రదర్శనకు మస్కట్‌ను మిరపకాయను ఎంపిక చేశారు. ఈ మేరకు సారస్ మస్కట్‌ను జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మంగళవారం విడుదల చేశారు. నర్సరావు పేట రోడ్డు, రెడ్డి కళాశాల ఎదురుగా ఉన్న స్థలంలో ప్రదర్శనశాలల ఏర్పాటు జరుగుతుందని, రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా జాతీయ స్థాయి సారస్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఉచిత ప్రవేశం, పార్కింగ్ సదుపాయం ఉందన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాల నుండి ఆయా రాష్ట్రాల సంస్కృతులను ప్రతిబింబించే చేనేతలు, హస్తకళలు, ఇతర సామగ్రిని ప్రదర్శించడం, విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఆరు వందల మందికిపైగా చేనేత, హస్త కళాకారులు, సాంస్కృతిక కళాకారులు వస్తున్నారని, 250కు పైగా ప్రదర్శనశాలలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. హ్యాండ్లూమ్స్, హ్యాండిక్రాఫ్ట్స్, చీరలు, షాల్స్, కార్పెట్లు, బెడ్‌షీట్ లు, వెదురు, లోహ, గాజు ఉత్పత్తులు, సాంప్రదాయ, ఆర్గానిక్ ఆహార పదార్థాలు, ఆభరణాలు, గృహ అలంకరణ వస్తువులు, ఆహార పదార్థాలు వంటి ఉత్పత్తులు ప్రదర్శన, విక్రయం జరుగుతుందన్నారు. ఈ సమ్మేళనంలో గుంటూరు సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక విశేషాలు తెలియజేసి జిల్లా విశిష్టతను చాటిచెప్పటానికి వేదికగా మలచాలని అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ ఖాజావలి, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, ఆర్‌డిఒ కె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల చేస్తున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా తదితరులు

రాష్ట్రీయ బాల వైజ్ఞానిక్ ప్రదర్శనలో సత్తా చాటాలి

ప్రజాశక్తి-గుంటూరు

విజయవాడలో డిసెంబర్ 23, 24 తేదీల్లో జరిగిన స్టేట్ లెవెల్ సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని, రాష్ట్రీయ బాల వైజ్ఞానిక్ ప్రదర్శనకు ఎంపిక అయిన చేబ్రోలు మండలం, కొత్త రెడ్డిపాలెం కె.సి హైస్కూల్ విద్యార్థులు జి.చందుసాయి, ఎస్.విజయ్ గైడ్ టీచర్ చల్లా శివశంకరరెడ్డి, డిఇఒ డాక్టర్ సలీమ్ భాషాను కలెక్టర్ తమీమ్ అన్సారియా అభినందించారు. విద్యార్థులు రూపొందించిన 'స్మార్ట్ డస్ట్ బిన్' నమూనా గురించి అడిగి తెలుసుకున్నారు. జాతీయ స్థాయిలోనూ సత్తా చాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి షేక్.గౌసుల్ మీరా, హెచ్‌ఎం వి. మోహనరెడ్డి పాల్గొన్నారు.

బాలోత్సవం భళా...

భారీగా హాజరైన బాలలు

ప్రజాశక్తి - పెదనందిపాడు

తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళగవారం పెదనందిపాడు బాలోత్సవాలు-2025 ఉత్సాహభరిత వాతావరణంలో, బాలల కేరింతలతో ఘనంగా నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, పూర్వ శాసనమండలి సభ్యులు కే ఎస్ లక్ష్మణరావు డప్పు మోగించి బాలోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రారంభసభలో బాలోత్సవాల కమిటీ అధ్యక్షులు ముద్దన రాఘవయ్య, చైర్మన్ దాసరి శేషగిరిరావు, గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ పాశం రామారావు, బాలోత్సవాల గౌరవాధ్యక్షులు నర్రా బాలకృష్ణ, అరవపల్లి కృష్ణమూర్తి, కళాశాల ప్రిన్సిపాల్, డాక్టర్ గుర్రం వీరరాఘవయ్య, కే క్యూరీ, ఎంఈఓ పోపూరి జాకబ్, కెఎఫ్ కెనడీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, భారతదేశ నిర్మాతలని తెలిపారు. సర్వ విధాల బాలలను ఎదిగే దిశగా ఉత్తేజితులను చేయటానికి బాలోత్సవాలు దోహదపడతాయని తెలిపారు. సెల్‌ఫోన్, ఇంటర్నెట్, టీవీల స్థానంలో సారస్వత, సాంస్కృతిక అంశాలలో తర్ఫీదునిస్తే అందరూ ఆరోగ్యంగా, స్వతంత్రంగా పరిపూర్ణమైన యువతగా రూపాంతరం చెందుతారని తెలిపారు. బాలోత్సవాలు పెదనందిపాడులో ఇంత ఘనంగా జరపటం అభినందనీయమని, జన విజ్ఞాన వేదిక తరపున తోడ్పాటు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. విద్యార్థులు మూస దోరణిలో కాకుండా కొత్తగా ఆలోచించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రంలో 30 చోట్ల బాలోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పెదనందిపాడులో మొదటిసారిగా బాలోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విద్యా వ్యవస్థలో కార్పొరేట్ కల్చర్ పెరిగిపోతుందని, విద్య అందరికీ అందుబాటులో ఉండాలని సూచించారు. మహాత్మా గాంధీ, నెహ్రూ, భగత్ సింగ్ లాంటి ఎందరో జాతీయ ఉద్యమ నాయకుల స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. బాలోత్సవాల నిర్వహణకు మద్దతునిచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ముద్దన రాఘవయ్య మాట్లాడుతూ పెదనందిపాడులో బాలోత్సవాల నిర్వహించటం మొదటిసారి అయిన ఇంతమంది విద్యార్థులు పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్క విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు, ఆశీస్సులు తెలియజేశారు. దాసరి శేషగిరిరావు మాట్లాడుతూ పెదనందిపాడు, కాకుమాను మండలాలలో పెద్ద ఎత్తున విద్యార్థులు బాలోత్సవాలలో పాల్గొనటానికి లక్ష్మణరావు, తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు చేసిన కృషి అభినందనీయమన్నారు. పిల్లలలో ప్రతిభను వెలికి తీయడానికి బాలోత్సవాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఇష్టం ఉన్న రంగాలలో విద్యార్థులు కృషిచేసి ఉన్నత స్థానాలు పొందాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు తమ సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తామని చెప్పారు. బాలోత్సవాల కన్వీనర్ మక్కెన జవహర్ రాణి, కో కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు మాట్లాడుతూ రెండు మండలాల్లో 1,200 మందికి పైగా విద్యార్థులు బాలోత్సవాలలో పాల్గొన్నారని తెలిపారు. మొదటిసారి అయినా పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. నిర్వహణకు సహకరించిన కళాశాల యాజమాన్యం లావు రత్తయ్య, కాళహస్తి సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. వాలంటీర్లుగా సేవలందించిన కళాశాల సిబ్బందికి, ఎన్.సి.సి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. నర్రా బాలకృష్ణ, గేరా మోహన్ రావు, గేరా రత్నం లు మాట్లాడారు. అనంతరం అంశాల వారీగా బాలోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. శాస్త్రీయ నృత్యం, ఫోక్ డాన్స్, కోలాటం, మట్టితో బొమ్మలు, స్పెల్ బి, డిబేట్, వ్యాసరచన వంటి అంశాలలో జూనియర్, సీనియర్ విభాగాలలో పోటీలు నిర్వహించారు. అనుకున్న సమయం కన్నా ఆలస్యమైన ఉత్సాహంతో విద్యార్థినీ, విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థునుల నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. నృత్య ప్రదర్శనలకు జడ్జిగా ఏ.వి శివయ్య వ్యవహరించారు. పోటీలు ముగిసిన అనంతరం గెలుపొందిన బాల, బాలికలకు అతిథుల చేతుల మీదుగా బహుమతుల ప్రధానం నిర్వహించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందించారు. కార్యక్రమంలో జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, కాపు వెంకట సుబ్బారావు, శీలం అంకారావు, నల్లమోతు రాజేంద్ర, పసుపులేటి శేషగిరిరావు, ఫణిదపు భువనేశ్వరి, కన్నెగంటి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

డప్పు మోగించి బాలోత్సవాలు ప్రారంభిస్తున్న లక్ష్మణ్ రావు

ముగింపు సభలో మాట్లాడుతున్న పాశం రామారావు